WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జనవరి 10, 2025 | సంపుటి - 21 | సంచిక 114 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



టికెట్ ఏదైనా

## యాప్ ఒక్కటే

మీ టికెట్ యాప్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, (నినాదం): ఇక నుంచి టికెట్ ఏదైనా 'మీ టికెట్ 'యాప్ ఒక్కటీ మీ దగ్గరుంటే చాలు. ఆర్టీసీ, మెట్రో టికెట్లు, తెలంగాణలోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో దర్శనం, ఇతర సేవలకు సంబంధించిన టికెట్లు, పార్కులు, ఇతర పర్యాటక స్థలాల్లో క్యూలైన్లలో నిరీక్షించాల్సిన

2



## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును

2

ప్రారంభించిన ప్రధాని మోదీ

భువనేశ్వర్, (నినాదం): విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభిం చింది. భువనేశ్వర్‌లో జరుగు తున్న18వ ప్రవాసీ భారతీయ దివస్ సంద ర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు.

నిజ్జర్ హత్య కేసులో

## నలుగురికి ఊరట

బెయిల్ మంజూరు చేసిన కోర్టు



2

న్యూఢిల్లీ, (నినాదం): ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఘటనలో అరెస్టయిన నలుగురికి బెయిల్ మంజూరయ్యింది. ఈ హత్యా ఘటన తరవాత భారత్, కెనడా ల మధ్య దౌత్య విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన టొరంటో పోలీసులు..

ముక్కోటి దేవతలు

## ఒక్కటయ్యే వేళ

- నేడు వైకుంఠ ఏకాదశి
- ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం
- తిరుపతిలో 10రోజులు ఉత్తర ద్వార దర్శనం



4లో..



అమల్లోకి వచ్చిన

# భూ భారతి చట్టం

భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర

- బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్
- సత్వరం చట్టం అమలకు చర్యలు తీసుకుంటాం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్, (నినాదం): భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు.

తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామా న్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే

▸▸తరువాయి 2లో

ఫార్ములా కేసులో...

# ముగిసిన కేటీఆర్ విచారణ

ఆరున్నర గంటలపాటు విచారించిన అధికారులు

- నిధుల మళ్లింపుపై ముగ్గురు అధికారుల ఆరా
- విచారణ సమయంలో హాజరైన అడ్వకేట్ రామచంద్రరావు
- రేవంత్ ప్రశ్నలనే ఎసిబి అడిగిందన్న కెటిఆర్



హైదరాబాద్, (నినాదం): ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కాగా.. దాదాపు ఆరున్నర గంటలపాటు ఎసిబి అధికారులు చేసిన విచారణ ముగింసింది. ఫార్ములా కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేం దుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం తీసుకొచ్చారు. ఈ కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావును అనుమతించారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో

▸▸తరువాయి 2లో

### చింతించాల్సిన అవసరం లేదు

సత్యం మీవైపే ఉంది : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్





2

సుప్రీంలో కెటిఆర్‌కు

### చుక్కెదురు

- క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో
- 15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా



మాజీ మంత్రి హరీశ్‌రావు

# గృహ నిర్బంధం

కోకాపేటలోని ఆయన గృహం వద్ద భారీగా మోహరించిన పోలీసులు



హైదరాబాద్ : బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు కొనసాగిస్తున్నది. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు విధిస్తూ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నది. ఇందులో భాగంగా సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

▸▸తరువాయి 2లో

ఛత్తీస్‌గఢ్‌లో

## ఎన్‌కౌంటర్

ముగ్గురు నక్సల్స్ హతం



2

గర్ల్‌ఫ్రెండ్ కోసం గ్యాంగ్‌స్టర్

## 12 కార్లతో స్టంట్

- వైరల్ అవుతున్న వీడియో
- గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్‌పై 30 క్రిమినల్ కేసులు

కాన్పూర్: గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డే సందర్భంగా.. యూపీలోని గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్.. బ్లాక్ కార్లతో స్టంట్ చేశాడు.



వివరాలు 2లో..

మోహన్‌బాబుకు

### సుప్రీంలో ఊరట

బెయిల్ విచారణ ముగిసేవరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం



2

### బల్దియా కాంట్రాక్టర్ల ధర్నా

- బకాయిల చెల్లింపు కోసం డిమాండ్
- పెట్రోల్ పోసుకుని కొందురు ఆత్మహత్యాయత్నం
- కాంట్రాక్టర్లతో చర్చించిన కమిషనర్ ఇలంబర్తి

ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో

## సస్యశ్యామలం

- రాష్ట మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- సత్తుపల్లి, వైరాకు గోదావరి జలాలు
- రైతు అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ
- ప్రతి పంటకు భీమా పథకం అమలు



సత్తుపల్లి , జనవరి 9 (నినాదం న్యూస్): గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయబోతున్నామని, ఆ దిశగా సీతారామ ఎత్తిపోతల పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

వివరాలు 12లో..

తిరుపతి

# ఘటనపై చంద్రబాబు సీరియస్

- అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం
- కొత్త ప్రదేశం ఎంపిక చేస్తే జాగ్రత్తలు తీసుకోరా
- అంబులెన్స్ ఆలస్యంపైనా అధికారులపై అసహనం
- బాధ్యతలు తీసుకున్నప్పుడు సక్రమంగా నెరవేర్చరా
- బైరాగిగడ్డ ఘటనా స్థలిని పరిశీలించిన చంద్రబాబు
- క్షతగాత్రులకు సిఎం చంద్రబాబు పరామర్శ
- ఘటన ఎలా జరిగిందో భక్తుల నుంచి ఆరా
- వైద్య సేవలపై అధికారులకు సూచన
- క్షతగాత్రులకు వైకుంఠద్వార దర్శనం చేయిస్తాం



ఘటనలో

### నిర్లక్ష్యానికి మూల్యం

- డిఎస్పీ రమణకుమార్...గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిలపై వేటు
- ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ల బదిలీ
- ఇవో సహా అధికారుల తీరుపై సిఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

తిరుపతి, (నినాదం): తిరుపతి తొక్కిసలాట ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై తితిదే పరిపాలన భవనంలో సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. 'డీఎస్పీ రమణ కుమార్ బాధ్యత లేకుండా పనిచేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన రమణ కుమార్, గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిని సస్పెండ్ చేశాం. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ను తక్షణమే బదిలీ చేస్తున్నాం. ఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం అని ప్రకటించారు. తితిదే ద్వారా మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం.

వివరాలు 5లో..

తిరుపతి ఘటనకు

# ఇవో, ఎఇవోలదే బాధ్యత



- బాధ్యతల నిర్వహణలో ఈ ఇద్దరూ విఫలం
- వీరి తప్పిదాలకు మేం తిట్లు తింటున్నాం
- మృతులు కుటుంబాల ఇళ్లకు వెళ్లి క్షమాపణలు చెప్పండి
- భక్తులకు గంటలోనే దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలి
- తిరుపతిలో మీడియాతో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

2లో..

తిరుపతి (నినాదం): తొక్కిసలాట ఘటనకు తితిదే ఈవో, ఏఈవో బాధ్యత తీసుకోవాలని, ఘటనా స్థలిలో ఉన్న పోలీసులు కూడా బాధ్యత తీసుకోవాలని, తిరుపతిలో తొక్కిసలాట

నినాదం

శుక్రవారం
జనవరి 10, 2025

# టికెట్ ఏదైనా యాప్ ఒక్కటే...

అవసరం లేకుండా ఎంట్రీ టికెట్లను ఒకే ఒక్క క్లిక్ తో మీసేవ రూపొందించిన టికెట్ యాప్ లో బుక్ చేసుకోవచ్చు. తెలంగాణా డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ సర్వీసెస్ డెలివరీ(ఈఎస్డీ) రూపొందించిన ఈ 'మీ టికెట్' యాప్ ను ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు గురువారం సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ప్రజలకు సుపరిపాలన అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం. టెక్నాలజీ సాయంతో పౌర సేవలను ప్రజల ముంగిటకు చేరవేస్తున్నాం. ఈ ప్రక్రియలో సంబంధిత నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నాం. అన్ని రకాల టికెట్ బుకింగ్స్ ను ఒకే ప్లాట్ ఫాంపైకి తెచ్చేందుకు వీలుగా ఈ యాప్ ను రూపొందించాం. రాబోయే రోజుల్లో ఇలాంటి తరహా యాప్ లను మరిన్ని అందుబాటులోకి తీసుకొస్తాం' అని వివరించారు. 'ఈ యాప్ లో తెలంగాణలోని 15 ప్రముఖ దేవాలయాలు, 129 పార్కులు, 54 బోటింగ్ ప్రదేశాలు, జూ, మెట్రో, ఆర్టీసీ, మ్యూజియాలు, ప్లే అండ్ ఎంటర్ టైన్ మెంట్ జోన్స్ కు సంబంధించిన టికెట్లను తీసుకోవచ్చు. జీహెచ్ఎంసీ పరిధిలోని కమ్యూనిటీ హాళ్లు, జిమ్ లు, స్పోర్ట్ కాంప్లెక్స్ లను బుకింగ్ చేసుకోవచ్చు. మీరు ఎంచుకున్న లొకేషన్ కు సమీప ప్రాంతాల్లోని చూడదగిన ప్రదేశాలుంటే.. ఆ సమాచారం కూడా యాప్ లో ఆటోమేటిక్ గా కనిపిస్తుంది' అని తెలిపారు. 'ఈ యాప్ ను చాలా సులువుగా వినియోగించుకోవచ్చు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చు. ఇతర ప్లాట్ ఫాంల మాదిరిగా ఈ యాప్ లో అదనంగా ఎలాంటి ఛార్జీలను వసూలు చేయం' అని వివరించారు. కార్యక్రమంలో మీ సేవ కమిషనర్ రవి కిరణ్, పరిశ్రమల శాఖా కమిషనర్ డా.జి.మల్సూర్, జూపార్క్స్ డైరెక్టర్ డా.సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## నిజ్జర్ హత్య కేసులో నలుగురికి ఊరట

గతేడాది నలుగురు భారతీయులను నిందితులుగా పేర్కొంటూ అరెస్టు చేశారు. తాజాగా వారికి బెయిల్ మంజూరైంది.నిజ్జర్ కేసు లో ఫస్ట్ డిగ్రీ అభియోగాలపై కరణ్ బ్రార్, కమల్ ప్రీత్ సింగ్, కరణ్ ప్రీత్ సింగ్, అమర్దీప్ సింగ్‌ను గతేడాది మే నెలలో కెనడా పోలీసులు అరెస్టు చేశారు. భారత్‌కు చెందిన వీరిలో ముగ్గురు ఎడ్మంటర్ ప్రాంతంలో నివసిస్తుండగా.. అమర్దీప్ బ్రాంప్టన్ వాసి. గత కొన్ని నెలలుగా జైల్లో ఉన్న వీరికి కెనడాలోని దిగువ కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. అనంతరం ఈ కేసు విచారణను బ్రిటీష్ కొలంబియా సుప్రీంకోర్టుకు బదిలీ చేస్తున్నట్లు తెలిపింది. దీనిపై ఫిబ్రవరి 11న తదుపరి విచారణ జరగనుంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023 జూన్‌లో బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ అప్పట్లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండిరచింది. వాటిని సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. ఆ తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని పలుమార్లు స్పష్టంగా చెప్పింది. అయినప్పటికీ కెనడా మాత్రం ఆరోపణలు చేయడం మానలేదు. ఈక్రమంలోనే నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్‌వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలన్న నిర్ణయం తీసుకుంది.దీంతోఒట్టావా కూడా మన దౌత్యవేత్తలపై బహిష్కరణ వేటు వేసింది.

## మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

గురువారం ఉదయంమే కోకాపేటలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. హరీశ్‌రావును కలవడానికి కూడా ఎవరినీ అనుమతించడం లేదు. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. కాగా, ఏసీబీ విచారణకు న్యాయవాదితో వెళ్లేందుకు హైకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం కేటీఆర్ వెంట న్యాయవాదిని అనుమతించకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేటీఆర్‌ను విచారించే ఏసీబీ కార్యాలయంలో దర్యాప్తు గదికి పకనే ఉన్న గ్రంథాలయ గదిలో న్యాయవాది ఉండేందుకు అనుమతించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు ప్రక్రియను ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలన్న ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించలేదు. గురువారం జరిగే విచారణ తీరును బట్టి అవసరమైతే పిటిషనర్ మళ్లీ కోర్టుకు రావచ్చని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ కే లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 6న ఏసీబీ దర్యాప్తుకు న్యాయవాదిని వెంటబెట్టుకుని వెళ్తే పోలీసులు అనుమతించకపోవడాన్ని సవాలు చేస్తూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం భోజన విరామ సమయంలో హైకోర్టు అత్యవసర విచారణ జరిపింది.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్:ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా–బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టు లకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

## మోహన్‌బాబుకు సుప్రీంలో ఊరట

హైదరాబాద్:సినీనటుడు, దర్శక, నిర్మాత మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముందస్తు బెయిల్ పై విచారణ జరుగుతోందని, ఆ విచారణ ముగిసేంతవరకు మోహన్‌బాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. జర్నలిస్టుపై దాడి కేసులో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసుపై ముందస్తు బెయిల్ మంజూరుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు ముందస్తు బెయిల్‌పై విచారణ పూర్తయ్యే వరకు ఆయనను అరెస్టు చేయవద్దంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మోహన్ బాబు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జర్నలిస్ట్ పై దాడి కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ మోహన్ బాబు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తన వయసు 78 ఏళ్లని, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని అందుచేత తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టు నుంచి తనకు సానుకూల తీర్పు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆయన అనుకున్నట్టుగానే గురువారం విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

## గర్ల్‌ఫ్రెండ్ కోసం గ్యాంగ్‌స్టర్ 12 కార్లతో స్టంట్

12 నలుపు రంగు కార్లతో అతను తన గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డేను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ కార్లకు బ్లాక్ ఫిల్మ్స్ వేసి, నెంబర్ ప్లేట్లు లేకుండా.. కాన్పూర్ సిటీలో హంగామా చేశాడు. అంతేకాదు సిటీలోని డీసీపీ ఆఫీసు వద్ద గట్టిగా హారన్లు కూడా మోగించాడు. గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్‌పై 30 క్రిమినల్ కేసులు ఉన్నాయి. నల్లరంగు కార్ల వీడియో వైరల్ కావడంతో అతన్ని అరెస్టు చేశారు. ఆదివారం రోజు తన గర్ల్‌ఫ్రెండ్‌ను కారులో ఎక్కించుకుని.. కాన్వాయ్‌ను తీసుకెళ్లాడు. ఆ కాన్వాయ్ కార్లను నిర్లక్ష్యంగా నడిపించారు. వాటితో స్టంట్స్ కూడా చేశారు. ఆ కార్లలో అక్రమ ఆయుధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాన్వాయ్‌లో ఏ ఒక్క కారుకు కూడా నెంబర్ ప్లేట్ లేదు. రెండిరటికి మాత్రం సైరన్లు ఉన్నాయి. పాదాచారులకు ఇబ్బంది కలిగే రీతిలో కాన్వాయ్‌లోని వాహనాలు దూసుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే అజయ్ థాకూరే కార్ల స్టంట్‌కు చెందిన వీడియోను ఆన్‌లైన్‌లో పోస్టు చేశాడు. దీంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. మంగళవారం ఆ గ్యాంగ్‌స్టర్‌ను అరెస్టు చేశారు. అతనిపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. రిజిస్టర్ కాని వాహనాలతో స్టంట్ చేసినట్లు గుర్తించామని డీసీపీ ఆశిష్ శ్రీవాత్సవ తెలిపారు. ఆ కార్ల ఓనర్లను గుర్తించే పనిలో ఉన్నామన్నారు. వాహనాల చట్టం ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

# ఫార్ములా కేసులో ముగిసిన కెటిఆర్ విచారణ

పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించడానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్–న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు.

ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'పూర్తి స్థాయిలో ఏసీబీ విచారణకు సహకరించా. నాకున్న అవగాహన మేరకు ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పా. విచారణకు ఎప్పుడు పిలిచినా, ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సహకరిస్తానని చెప్పా. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదు. ఇది ఒక చెత్త కేసు. రాజకీయ ఒత్తిడితో మీరు ఏం చేస్తున్నారో కూడా మీకే తెలియడంలేదు, పూర్తిగా అసంబద్ధమైన కేసు అని అధికారులకు చెప్పాను. నాలుగైదు ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారు..

కొత్తగా అడిగిందేమీ లేదు. పైసలు పంపాను అని నేనే చెబుతున్నాను.. డబ్బులు వచ్చాయని వాళ్ళు చెబుతున్నారు. ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని అడిగా' అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్‌కుమార్ అభ్యంతరం తెలిపారు. మీడియాతో మాట్లా డితే భయమెందుకని కేటీఆర్.. డీసీపీని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ మీడియా సమావేశం పెట్టవద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులను పోలీసులు తోసేయడంతో... కేటీఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను చెప్పాల్సినది చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు. మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో అరెస్ట్ అవుతారా అని బీఆర్ఎస్ వర్గాలు భయాందోళన చెందాయి.

# అమల్లోకి వచ్చిన భూ భారతి చట్టం

భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ – 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్–2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక



రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

# ఒక్కో సినిమాకు ఒక్కో తీరా..?

### గేమ్ ఛేంజర్‌కు ఎందుకు అదనపు షోలు - సీఎం రేవంత్‌పై ఫైర్ అయిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు నాల్కల ధోరణి మరోసారి నిరూపితమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. గేమ్ ఛేంజర్ సినిమాకు ఎందుకు అదనపు షోలు..? టికెట్ రేట్ల పెంపు ఎందుకు..? అని దేశపతి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. గేమ్ ఛేంజర్ సినిమాకు టికెట్ల రేట్ల పెంపు, అదనపు షోలకు అనుమతిస్తూ జారీ చేసిన జీవోతో రేవంత్ రెడ్డిది రెండు నాల్కల ధోరణి అని అర్థమైపోయింది. టికెట్ల పెంపుదల ఉండదు అని అసెంబ్లీ సాక్షిగా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. ఆయన ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు. ఈ జీవోపై వివరణ ఇవ్వాలి. గేమ్ ఛేంజర్ సినిమా వచ్చే సరికి రేట్ల పెంపుదలకు అవకాశం ఇచ్చారు. ఆయనకు ప్రత్యేకమైన ప్రివిలేజ్ ఎందుకు..? ఇక నుంచి బెనిఫిట్ షోలు, అదనపు షోలు ఉండవని సీఎం నెల రోజుల క్రితం అసెంబ్లీలో ప్రకటించారు. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు ప్రివిలేజ్ ఇస్తున్నారు అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. నిజానికి దిల్ రాజు అనే వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడు కూడా కలిసి రాలేదు. ఏ ఒక్క రోజు కూడా తెలంగాణకు అండగా నిలబడలేదు. సంక్రాంతికి వస్తున్నాం ఫంక్షన్‌లో తెలంగాణ కల్చర్‌ను దిల్ రాజు అవమానించాడు. ఆయనకు ఆంధ్రాలోనే సినిమాలకు వైబ్ ఉంటుందట. తెలంగాణలో వైబ్ ఉండదట. అయితే తెలం



గాణలో సినిమాలు మానుకో దిల్ రాజు. కల్లు, మాంసం దుకాణాలు పెట్టుకో.. ఇక్కడ వైబ్ ఉంటుంది. నీకు కావాల్సింది వైబ్ కదా. ఇక్కడి సినిమాలకు వైబ్ ఉండదని అంటున్నవ్ కదా.. అని దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. సినిమా టికెట్ రేట్లు పెంచమన్న రేవంత్ రెడ్డి పూటకో మాట మార్చుతున్నాడు. సినిమాటోగ్రఫి శాఖ మంత్రి టికెట్ రేట్ల పెంపుదల ఉండదని ప్రకటించారు. మరి దీనిపై సమాధానం చెప్పాలి. సినిమాలు విడుదలైతే టికెట్ రేట్లు పెంచి పేద ప్రజల జేబులు లూటీ చేయొద్దన్నాడు రేవంత్ రెడ్డి. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు పెంచాల్సిన అవసరం వచ్చింది. నిజాయితీ లేని ముఖ్యమంత్రి, మంత్రులు ఉండటం దురదృష్టకరమని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# తిరుపతి ఘటనకు ఇవో, ఎఇవోలదే బాధ్యత

ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. అధికారులు చేసిన తప్పులకు మేం తిట్లు తింటున్నాం. తొక్కిసలాట జరిగితే సహాయక చర్యలు ఎలా ఉండాలనే ప్రణాళిక లేదు. వ్యక్తులు చేసిన తప్పులు రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్నాయి. భవిష్యత్తులో దుర్ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆ క్రమంలో టీటీడీ ఈవో శ్యామలరావుతోపాటు జేఈవో వెంకయ్య చౌదరిపై మండిపడ్డారు. బాధ్యతలు నిర్వర్తించడంలో టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి విఫలమయ్యారన్నారు. ఈ ఘటనను బాధ్యతగా తీసుకోవాలని.. వారిద్దరికి ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సూచించారు. అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీలో ప్రక్షాళన జరగాల్సి ఉందన్నారు. ఈ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లి.. క్షమాపణ చెప్పాలని టీటీడీ పాలకమండలిలోని సభ్యులకు పవన్ కల్యాణ్ సూచించారు. తిరుపతిలో తప్పు జరిగింది క్షమించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరగాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సామాన్యుల దర్శనాలపై దృష్టి పెట్టాలని టీటీడీకి సూచించారు. రద్దీని అదుపు చేయడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు. ఈ ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అంతకు ముందు తిరుపతిలోని బైరాగి పట్టెడ పద్మావతి పార్కులో తొక్కిసలాట జరిగిన ప్రదేశాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారుల తీరుపై పవన్ కల్యాణ్ మండిపడ్డారు. భక్తులను ఒకే సారి ఎందుకు వదిలారంటూ వారిని ప్రశ్నించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పరామర్శించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పైవిధంగా స్పందించారు. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున క్షమాపణలు చెబుతున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఘటన జరిగిన ప్రాంతంతో పాటు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'తప్పు జరిగింది.. బాధ్యత తీసుకుంటాం. క్షతగాత్రులు, రాష్ట్ర ప్రజలు, వేంకటేశ్వరస్వామి భక్తులు, హైందవ ధర్మాన్ని నమ్మిన ప్రతి ఒక్కరినీ క్షమించమని రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోంది. ఈ ఘటన జరగకుండా ఉండాల్సింది. క్రౌడ్ మేనేజ్‌మెంట్ సరిగా జరగలేదని భక్తులు చెబుతున్నారు. తితిదే సిబ్బంది, పోలీసులు ఉండి కూడా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. వీఐపీలపై కాదు.. సామాన్యులపైనా తితిదే దృష్టిపెట్టాలి. మృతుల కుటుంబాల వద్దకు తితిదే సభ్యులు వెళ్లి క్షమాపణలు చెప్పాలన్నారు. 'పోలీసుల్లో కొందరు కావాలని చేశారా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. ఈ అనుమానాలన్నింటిపై విచారణ జరగాల్సి ఉంది. ఈవో, అదనపు ఈవో, పాలకమండలికి మధ్య గ్యాప్ ఉందనే వాదన ఉంది. ఇంతమంది పోలీసు అధికారులున్నా తప్పు ఎందుకు జరిగింది? పోలీసుశాఖ నిర్లక్ష్యంపై సీఎం, డీజీపీ దృష్టికి మళ్లీ తీసుకెళ్తా. తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం 8-9 గంటలు ఎదురు చూసే పరిస్థితి మారాలి. సాధ్యమైతే ఒకట్రెండు గంటల్లో దర్శనం జరిగేలా చూడాలని పవన్ కల్యాణ్ అన్నారు.

## బల్దియా కాంట్రాక్టర్ల ధర్నా

హైదరాబాద్,(నినాదం): హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బల్దియా కాంట్రాక్టర్లు మెరుపు ధర్నాకు దిగారు. గురువారం ఉదయం కాంట్రాక్టర్లంతా ధర్నాకు దిగారు. పెండిరగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే తమకు రావాల్సిన బకాయలు రూ. 1100 కోట్లు చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో ఓ కాంట్రాక్టర్.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పూనుకొన్నాడు. అక్కడే ఉన్న సహచర కాంట్రాక్టర్లు.. అతడి ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండిరగ్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగారు. కార్యాలయం ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన కాంట్రాక్టర్లు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏడాదిగా బిల్లులు చెల్లించడం లేదని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. ఇంతలోనే ఉన్నట్టుండి ఇద్దరు కాంట్రాక్టర్లు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. తోటి కాంట్రాక్టర్లు వారిని అడ్డుకుని పెట్రోల్ బాటిళ్లను లాగేసుకున్నారు. అప్రమత్తమైన జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లను చర్చలకు పిలిచారు. పెండిరగ్ బిల్లులపై కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లతో చర్చలు జరిపారు. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కాంట్రాక్టర్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## చింతించాల్సిన అవసరం లేదు..

హైదరాబాద్,(నినాదం): కేటీఆర్ గారూ.. ఏసీబీ కేసులో చింతించాల్సిన పని లేదు.. సత్యం మీ వైపే ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ కోసం మీరు విత్తనం నాటారు. ఇది మిలియన్ల డాలర్ల పెట్టుబడిని తీసుకువచ్చేది, తెలంగాణ యువతకు వేల ఉద్యోగాలను సృష్టించేది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రతీకారంతో మత్తులో ఉన్న రేవంత్ రెడ్డి, అజ్ఞానంతో తెలంగాణ రాబరీ వ్యాలీ కోసం విత్తనాలు నాటడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. తెలంగాణను పట్టపగలే అతని కుటుంబం, అనుచరులు దోచుకోవచ్చు. సత్యానికి, అబద్దానికి మధ్య జరుగుతున్న యుద్ధం ఇది. విషానికి, విజన్‌కు మధ్య జరిగే పోరాటం ఇది. చరిత్ర ఎల్లప్పుడూ నిజం వైపే ఉంటుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

## సుప్రీంలో కెటిఆర్‌కు చుక్కెదురు

న్యూఢిల్లీ, (నినాదం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అలాగే మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేటీఆర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరినప్పటికీ సుప్రీం కోర్టు సీజేఐ నిరాకరించారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన వెంటనే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే దాన్ని అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదంటూ 15 విచారణ జరుపుతామంటూ ఆరోజు లిస్ట్ చేశారు. అయితే ఈరోజు కేటీఆర్ తరపు న్యాయవాదులు సీజేఐ ధర్మాసనం ముందు హాజరై.. ఇది చాలా సున్నితమైన అంశమని.. కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉన్నందున్న ఈరోజు లేదా రేపు విచారణ జరపాలని కేటీఆర్ న్యాయవాదు కోరారు. అయితే ఇది అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ ఈనెల 15న విచారణకు లిస్ట్ చేసినందున ఇక ఆరోజే విచారస్తామని సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.

## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హోటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

## జగన్ యూకే వెళ్లేందుకు కోర్టు అనుమతి

అమరావతి: వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతిచ్చింది. ఈనెల 11 నుంచి 30వ తేదీ వరకు జగన్ యూకేలో పర్యటించనున్నారు. అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న జగన్ విదేశాలకు వెళ్లడానికి సీబీఐ కోర్టు అనుమతి తీసుకోవాలని గతంలో నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది మే 16వ తేదీ

నుంచి జూన్ 1వ తేదీ మధ్యలో లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ దేశాల్లో ఆయన పర్యటించి వచ్చారు. అనంతరం తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 3 నుంచి 25వ తేదీ వరకు యూకే వెళ్లేందుకు సీబీఐ అనుమతి కోరగా కోర్టు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. తాజాగా మూడోసారి సీబీఐకి అనుమతిని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కుటుంబసమేతంగా విదేశాలకు వెళ్లేందుకు న్యాయస్థానం అంగీకారం వ్యక్తం చేసింది.



# టిటిడి నిర్లక్ష్యానికి పరాకాష్ట !

సంపాదకీయం

తిరుపతిలో దారుణం జరిగింది. వైకుంఠ ఏకాదశి దర్శన టిక్కెట్ల కోసం వచ్చిన ఆరుగురు భక్తులను టిటిడి నిర్లక్ష్యం ఏకంగా వైకుంఠం చేర్చారు. వేలకోట్ల ఆదాయం..వందల్లో ఉద్యోగులు..వేలమంది పోలీసులు.. ఇంతమంది ఉన్నా కనీసం టోకెన్లు సక్రమంగా అందించడం కూడా రాని దౌర్భాగ్యం కనిపించింది. మొన్నటికి మొన్న పుష్ప సినిమా సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో ఓ మహిళ మృత చెందింది. ఆమె కుమారుడు చావుబతుకుల్లో ఆస్పత్రి బెడ్‌పై పోరాడుతున్నాడు. గతంలో ఆలయాల్లో కూడా తొక్కిసలాట ఘటలను చూశాం. ఇవన్నీ గుణపాఠాలు. ఇలాంటివి చూసినప్పుడు ఎలా ఉండకూడదో నేర్చుకోవాలి. తిరుమల లాంటి ప్రదేశాల్లో మరీ అవసరం. కానీ అలా జరగడం లేదు. సాధారణ రోజుల్లో తొక్కిసలాటలే..పర్వదినాల్లో కూడా అలాగే జరిగితే ఎలా అన్నది ఆలోచన చేయాలి. అయితే వైకుంఠ ద్వార దర్శనం కోసం ముందే టిక్కెట్లు అమ్మడం లేదా, టోకెటన్లు ఇవ్వడం అన్న దౌర్భాగ్యం ఏమిటో అర్థం కాదు. ఇంతగా ప్రచారం చేసి భక్తులను రప్పించి, సరిగా ఏర్పాట్లు చేయకుండా తొక్కిసలాటకు కారణమైన టిటిడి అధికారుల నిర్లక్ష్యం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. పోలీసుల ప్రేక్షక పాత్ర ఇక్కడ స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు కూడా అదే కనిపించింది. టిటిడి ఛైర్మన్, ఇవో, అదనపు ఇవో ఇలా అనేకమంది నెలరోజుల ముందునుంచే అనేక రకాలుగా సమీక్షలు చేశారు. అట్టహాసం ప్రకటించారు. కానీ జరగాల్సిన నష్టం జరిగింది. వైకుంఠ ఏకాదశి సర్వదర్శన టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం దారుణమైన ఘటనగానే భావించాలి. టోకెన్ల జారీకి తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో 90 కౌంటర్లు ఏర్పాటు చేయగా... బైరాగిపట్టెడ వద్ద ఈ దారుణం జరిగింది. దైవదర్శనం కోసం వచ్చే భక్తులు రెండు రోజులముందే టోకెన్లు పొందాలని నిబంధన పెట్టడమే దారుణం. అలా కాకుండా తిరుమలలో క్యూలైన్లలో వచ్చిన వారికే దర్శనం కల్పించివుంటే ఈ దారుణం జరిగివుండేది కాదు. తిరుపతిలో టోకెటనలు పొందాలనడమే దారుణం. క్యూలైన్లో ఉన్న భక్తులను ఒక్కసారిగి విడిచిపెట్టడంతో తోపులాట జరిగిందని, ఒకరినొకరు తోసుకుంటూ పోవడంతో ఈ ఘటన జరిగిందని అక్కడ ఉన్నవారు చెబుతున్నారు. సరిగా భద్రత లేదని 3, 4గురు పోలీసులు ఉన్నారని.. తొక్కిసలాట జరిగినప్పుడు 20 మంది వరకు వచ్చారని తెలిపారు. నాలుగు లైన్లలో ఉన్నవారిని ఒక్కసారి వదలడంతో ఈ సమస్య వచ్చిందని అంటున్నారు. ప్రతి ఏడాది తాము వైకుంఠ ఏకాదశికి తిరుమల వస్తామని, ఇలా జరగడం ఇది మొదటిసారని భక్తులు తెలిపారు. నిజానికి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీ చేసినా, లేకుంటే దర్శనం కోసం నేరుగా వచ్చిన వారికి మాత్రమే టోకెన్లు జారీ చేసినా ఈ దుర్ఘటన జరిగివుండేది కాదు. కానీ అలా కాకుండ రెండ్రోజుల ముందే భక్తులు వచ్చేలా చేసి, క్యూలైన్ల వద్ద పడిగాపులు కాచేలా చేయడం ఎంతవరకు సమంజసమో టిటిడి పెద్దలు చెప్పాలి. శ్రీవారిమీద భక్తితో వేలకోట్లు టిటిడికి భక్తులు చెల్లిస్తున్నా విఐపిల సేవలు తరిస్తున్నారు. వారికే దర్శనం విషయంలో పెద్దపీట వేస్తున్నారు. కొండపైనే ఏర్పాట్లు చేసి, టోకెన్లు ఇచ్చి ఉంటే ఈ తొక్కిసలాట జరిగేదికాదు. తిరుపతిలో టిక్కెట్లు ఇవ్వడంతో భక్తుల సంఖ్య పెరిగిందని దానికి తగ్గట్టుగా పోలీసు భద్రత లేదని అరథం అవుతోంది. భక్తులను క్యూలో ఒక్కసారిగి విడిచిపెట్టకూడదని.. ఒక్కొక్క క్యూలైన్ విడిచిపెడితే తొక్కిసలాట జరిగేది కాదని కూటా అంటున్నారు. ఒకటో కంపార్టుమెంట్ నుంచి వదిలితే బాగుండేదని, అలా కాకుండా 4, 5 క్యూలైన్లు విడిచిపెట్టారని దీంతో అంతా ఒకేసారి రావడంతో తోపులాట జరిగిందని భక్తులు తెలిపారు. ఒక్కసారిగా గేట్ తీసినప్పుడు భక్తులంతా తోసుకుని వచ్చారని.. తెలిపారు. పురుషులు కూడా మహిళలు, పిల్లలు ఉన్నారని చూసుకోవడం లేదని తోసుకుంటూ వచ్చారని అర్థం అవుతోంది. నిజానికి శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల విషయంలో ఆదినుంచీ టిటిడిది నిర్లక్ష్యమే. వేలమంది వస్తుంటే అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయకుండా..విఐపిలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉంటున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్నాయి. దీని కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసిందని చెబుతోంది. తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచి టోకెన్లను జారీ చేయాలని టీటీడీ యంత్రాంగం తొలుత నిర్ణయించింది. అయితే... బుధవారం మధ్యాహ్నం నుంచే కేంద్రాల వద్దకు భారీగా భక్తులు తరలి రావడం మొదలైంది. రాత్రి 8 గంటలకు ఒత్తిడి మరింత పెరిగింది. క్యూలైన్లలోకి రాత్రి 9 గంటల నుంచి భక్తులను పంపించడం మొదలుపెట్టారు. దీంతో కేంద్రాల వెలుపల నిరీక్షిస్తున్న భక్తులు క్యూలైన్లలో ప్రవేశించడానికి ప్రయత్నించే క్రమంలో తొక్కిసలాటలు జరిగాయి. మరీ ముఖ్యంగా... బైరాగిపట్టెడ, విష్ణు నివాసం, ఇందిరా మైదానం కేంద్రాల వద్ద తొక్కిసలాటలు జరిగాయి. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డరు. వారిని రుయా ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఇక్కడ భక్తులను అదుపు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు కానీ, తగిన పోలీసు సిబ్బంది కానీ లేదని అర్థం అవుతోం. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం పెద్ద సంఖ్యలో భక్తులొస్తారని తెలిసీ.. అందుకు తగ్గట్లు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని స్పష్టంగా తెలుస్తోంది. విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత లేకుండా టిటిడి అధికారులు వ్యవహరించారు. ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇకపోతే సాధారణ రోజుల్లో కూడా తిరుమలలో కంపార్టుమెంట్లలో కూచోబెట్టడం, ఒక్కసారిగా వదలడం, తోపులాట జరిగేలా చేస్తున్నారు. తిన్నగా భక్తులు స్వామిని దర్శించుకునే పరిస్థితి లేదు. తిరుమల విధానాల్లో సంస్కరణలు రావాలి. నేరుగా వచ్చే భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు ఉండాలి. ఆన్‌లైన్‌తో పాటు, ఆఫ్‌లైన్ విధానం బలపడాలి. శ్రీవాణి టిక్కెట్లు పొందిన భక్తులను కూడా క్యూలో తోసేస్తున్నారు. వారు టిక్కుట్లు పొందాక సరైన వసతి కల్పించడం లేదు. వసతి కోసంమరోచోటికి పరుగెత్తాలి. అక్కడ రాజముద్ర వేసుకున్నాక మరోచోటికి పరుగెత్తాలి. ఇలాంటి గందరగోళం లేకుండా సింగిల్ విండో విధానంలో దర్శనం, వసతి టిక్కెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. అలాగే తాజా దుర్ఘటన నేపథ్యంలో తిరుమలలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి.

# ముక్కోటి దేవతలు ఒక్కటయ్యే వేళ

## మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్న రోజు

- నేడు వైకుంఠ ఏకాదశి
- ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం
- కిటకిటలాడనున్న దేవాలయాలు
- తిరుపతిలో 10రోజులు ఉత్తర ద్వార దర్శనం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం):** సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి...ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే 'మార్గం' మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఆ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో ఉత్తర ద్వారం వద్ద భక్తులు తెల్లవారు జామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు. కనుకనే దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయని, ఆ రోజునే శివుడు హాలాహలం మింగాడని పురాణాలు చెబుతున్నాయి. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది. ముక్కోటి ఏకాదశి శ్రీ మహావిష్ణువు దర్శించుకుంటే సర్వపాపాలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు. ఇందుకోసం ఆలయాల్లో మొక్కులు తీర్చుకోవడానికి పెద్ద ఎత్తున తరలి వస్తారు.

**ఉత్తరద్వార దర్శనం....** దేవాలయాల్లో మామూలు రోజుల్లో ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. ముక్కోటి ఏకాదశి రోజు విష్ణు ఆలయాల్లో ఉత్తర ద్వారాన్ని తెరిచి ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తారు. విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా మహావిష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచాడనీ, తమ కథ విని, వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠం ప్రవేశం కల్పించాలనీ వారు కోరుతారు. ఈ క్రమంలోనే వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. భక్తులు ఆ ఉత్తరద్వారం గుండా వెళ్ళి దర్శనం చేసుకొంటారు

**ప్రత్యేక పూజలు...** వైకుంఠ ఏకాదశి రోజున వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు, ప్రసంగాలు ఉంటాయి. ఉపవాసం, జాగరణ ముఖ్యంగా బావిస్తారు. అటు తర్వాత జపం, ధ్యానం చేస్తుంటారు. ముక్కోటి ఏకాదశి రోజున నిష్ఠతో పూజ నియమాలు ఆచరించే వారికి పుణ్యఫలముతో పాటు కార్యానుసిద్ధి చేకూరుతుందని జ్యోతిష్య నిపుణులు అంటున్నారు. వైకుంఠ ఏకాదశి రోజున పొద్దున్నే లేచి, శుచిగా స్నాన మాచరించాలి. పూజా మందిరమును శుభ్రపరచి, గడపకు పసుపు, కుంకుమలు, తోరణాలు, ముగ్గులతో అలంక రించుకోవాలి. తలస్నానము చేసి తెలుపు రంగు దుస్తులు ధరించాలి. పూజా మందిరంలోని విష్ణుమూర్తి పటాలకు పసుపు, కుంకుమ, చందనం వంటి సుగంధద్రవ్యాలతో అలంకరించుకోవాలి. విష్ణుమూర్తి పటం లేదా విగ్రహం ముందు కలశమును పెట్టి దానిపై తెలుపు రంగు వస్త్రముతో కప్పి, టెంకాయ మామిడి తోరణాలతో సిద్ధం చేసుకోవాలి. పూజకు తామర పువ్వులు, తులసి దళములు ఉపయోగించాలి.విష్ణు పూజ, గీతా పారాయణం, గోవింద నామ స్మర ణం, పురాణ శ్రవణం మోక్ష ప్రాప్తి కలిగిస్తాయి. ఇవన్నీ చేయకపోయినా.. ఓం నమోనారాయణాయ అనే మంత్రాన్ని 108 సార్లు జపిం చడం ద్వారా మీరనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయి.

**తిరుమల తిరుపతికి ప్రత్యేక దర్శనానికి...** తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశికి వైకుంఠద్వారా ప్రవేశం ఉంటుంది. తదనంతరం దైవదర్శనం అనుమతిస్తారు. ఈ ఏకాదశికి ముందు రోజు అనగా దశమినాటి రాత్రి ఏకాంత సేవానంతరం బంగారు వాకిలి మూసివేస్తారు. పిదప తెల్లవారు జామున వైకుంఠ ఏకాదశినాడు సుప్రభాతం మొదలుకొని తెల్లవారు ద్వాదశినాటి రాత్రి ఏకాంతసేవ వరకూ శ్రీవారి గర్భాలయానికి ఆనుకొని ఉన్న వైకుంఠ ద్వారాన్ని తెరచి వుంచుతారు. ఈ ప్రత్యేక దర్శనానికి పల్లె ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వెళ్తుంటారు.

**తిరుపతిలో 10 రోజుల పాటు....** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి దర్శనానికి ఉత్తర ద్వారాన్ని10 రోజుల పాటు తెరిచి ఉంచి భక్తులను దర్శనానికి టీటీడి అనుమతించింది.10న వైకుంఠఏకాదశి సందర్భంగా 10 రోజుల పాటు 10 నుంచి 19 వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాన్ని ఏర్పాటు చేస్తారు. తిరుమల శ్రీవారి ఆల యంలో డిసెంబరు 30నుంచే అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యా యి. వైకుంఠ ద్వార దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ (రూ. 300 .. ప్రత్యేక దర్శనం )టోకెన్లు ఇప్పటికే ఆన్ లైన్లో విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలకు రూ.300ల ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు.

**ఆఫ్‌లైన్‌లో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల వివరాలు....** తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్ల ద్వారా టోకెన్లు మంజూరు చేశారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. జనవరి13 నుండి 19వ తేదీ వరకు ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. గోవిందమాల భక్తులు కూడా దర్శన టోకెన్లు పొంది దర్శనానికి రావాలని తెలిపింది.

**తిరుమల తిరుపతిలో కౌంటర్లు...** భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, బైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. దర్శన టోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను పది రోజుల పాటు రద్దు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేసిన 10 రోజులలో (జనవరి 10 నుంచి 19 వరకు) విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.

### సర్వపాపాలు తొలగిపోతాయి...

**తొగిటి శివానందచారి, వేదపండితులు, మహాముత్తారం జయశంకర్ భూపాలపల్లి**



వైకుంఠ ఏకాదశి రోజున జాజిపువ్వులతో అల్లిన మాలను విష్ణుమూర్తికి సమర్పించినట్లైతే సర్వపాపాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయి. అందుచేత జాజిమాలను విష్ణుమూర్తి పటానికి వేసి, పాయసం, తీపి పదార్థాలు, ఆకుపచ్చని పండ్లను నైవేద్యం సమర్పించి శ్రీహరిని స్తుతించడం శుభప్రధం. ఏకాదశి రోజు విష్ణు, వేంకటేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకోవచ్చు. తిరుమల తిరుపతిలో 10 రోజుల పాటు ఉత్తరద్వార దర్శనం కల్పించనున్నారు

# ముందు 'రిజర్వేషన్'.. ఆ తర్వాతే 'ప్లాన్'

## పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలపై పార్టీల ఆలోచన

**డెడికేటెడ్ కమిషన్ నివేదికపై ఆసక్తి 56 శాతం బీసీలు ఉన్నట్లు గుర్తింపు! - రిజర్వేషన్ అనుకూలిస్తుందో లేదోనని ఆందోళన - అన్ని పార్టీల నేతల్లో గుబులు**

స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్ తన నివేదికను ఖరారు చేసింది. రాష్ట్రంలో 56 శాతం మంది బీసీలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిసింది. త్వరలో ఈ కమిషన్ సర్కారుకు నివేదికను అందజేయనుండగా.. పార్టీల్లో రిజర్వేషన్లపై టెన్షన్ నెలకొన్నది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్లకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయని అన్ని పార్టీలకు తెలిసినా.. రిజర్వేషన్లు ఖరారయ్యాకే పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది. రాష్ట్ర స్థాయి నాయకులకే కాకుండా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పట్టణ, గ్రామ లీడర్లలోనూ ఒక రకమైన టెన్షన్ నెలకొన్నది. తాము అనుకున్న ప్రకారం రిజర్వేషన్ రాకపోతే భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండాలనే దానిపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల పదవీ కాలం ముగిసింది. మరో నెల రోజుల్లోపు 95 శాతం మున్సిపాలిటీలకు సంబంధించి పాలకవర్గాల గడువు ముగియనుంది. అంతేకాకుండా ఒక మండలానికి కనీసం ఐదు ఎంపీటీసీ స్థానాలు కచ్చితంగా ఉండాలని ప్రభుత్వం ఇప్పటికే చట్ట సవరణ చేసింది. ఈ నేపథ్యంలో ఏ స్థానానికి ఏ రిజర్వేషన్ వస్తుంది? తమకు అనుకూలిస్తుందా? లేదా? అనుకూలించకపోతే ఏం చేయాలి? సతీమణులను, బంధువులను బరిలో దింపాలా? లేక ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలని రాష్ట్రస్థాయి నాయకులను కోరాలా? అనే సందిగ్ధం జిల్లా, నియోజకవర్గ, పట్టణ, గ్రామ నాయకుల్లో నెలకొన్నది.

**ముగిసిన 'జీపీ, జడ్పీ' పదవీ కాలం....** రాష్ట్రవ్యాప్తంగా 12,700కు పైగా గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ పంచాయతీలకు సంబంధించి సర్పంచుల పదవీ కాలం ముగిసి ఏడాదికి పైగా గడుస్తున్నది. ఎన్నికల నిర్వహణలో ఆలస్యంలో ప్రత్యేకాధికారులను నియమించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,984 ఎంపీటీసీ స్థానాలు, 535 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటి పదవీ కాలం గత ఆగస్టుతో ముగిసింది. దీంతోపాటు 453 మంది ఎంపీపీలు, 32 మంది జెడ్పీ చైర్ పర్సన్ల పదవీ కాలం సైతం ముగిసింది.

**త్వరలో ముగియనున్న 'పట్టణ' టర్మ్...** రాష్ట్రవ్యాప్తంగా 14 కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇందులో ఆసిఫాబాద్ మున్సిపాలిటీని కొత్తగా 2024 ఫిబ్రవరిలో ఏర్పాటు చేశారు. దీంతో ఆసిఫాబాద్ తోపాటు వివిధ కారణాలతో మందమర్రి, మణుగూరు, పాల్వంచ, జహీరాబాద్ మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 8 కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీ కాలం ఈ జనవరిలోనే ముగియనున్నది. అయితే జీహెచ్ఎంసీ పాలవర్గం గడువు 2026 ఫిబ్రవరి వరకు, ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్లు, అచ్చంపేట, జడ్చర్ల, సిద్దిపేట, కొత్తూరు, నకిరేకల్, మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు 2026 మే నెల వరకు ఉన్నది. ఈ నేపథ్యంలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలతోపాటు మున్సిపాలిటీల ఎన్నికలు సైతం నిర్వహించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో సమీప గ్రామాల విలీన ప్రక్రియను ప్రభుత్వం చేపడుతున్నది. అందులో భాగంగా వార్డుల విభజనపై సైతం కసరత్తు చేస్తున్నది.

**ఆశావహుల్లో రిజర్వేషన్ టెన్షన్....**
సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్ స్థానాలకు పోటీ చేయాలనుకున్న గ్రామ, మండల, పట్టణ లీడర్లకు ఇప్పుడు రిజర్వేషన్ టెన్షన్ పట్టుకున్నది. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఎలా వస్తుందోనని, తాము పోటీ చేయాలనుకున్న స్థానం ఎవరికి రిజర్వ్ అవుతుందోననే ఆందోళన నెలకొన్నది. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి ఒక్కో స్థానానికి నలుగురైదుగురు పోటీ పడుతున్నారు. పలు స్థానాల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేయాలని భావిస్తున్న వారు కూడా చాలా మందే ఉన్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ తమకు అనుకూలంగా ఉంటుందో, లేదోనని తమకు తెలిసిన నాయకులను ఆరా తీస్తున్నారు. ఇప్పటికే ఓటరు జాబితాను ప్రభుత్వం ప్రకటించింది. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నట్లు స్పష్టమైంది. ఈ నేపథ్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతోపాటు అందులో మహిళలకూ రిజర్వేషన్లు కేటాయిస్తే తమ సతీమణులను బరిలోకి దింపేందుకు నేతలు సిద్ధమవుతున్నారు.

**రిజర్వేషన్లు తేలాకే పార్టీల ప్లానింగ్..** రిజర్వేషన్లు తేలాకే పట్టణ, గ్రామీణ ఎన్నికలపై పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని పార్టీలు భావిస్తున్నాయి. అయితే ఇప్పటికే ఎన్నికలపై కార్యకర్తలు, నాయకులను సిద్ధం చేసేందుకు కార్యక్రమాలు ప్రారంభించాయి. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జిల్లాల పర్యటనను ప్రారంభించారు. స్థానిక, మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేస్తున్నారు. బీజేపీ కూడా రాష్ట్రరాజధానిలో సమావేశాలు నిర్వహిస్తూ నాయకులను సమాయత్తం చేస్తున్నది. బీఆర్ఎస్ లో నియోజకవర్గ, జిల్లా స్థాయి నాయకులు తమతమ క్యాడర్ ను సిద్ధం చేస్తున్నారు. అయితే రిజర్వేషన్లు తేలాకే పూర్తిస్థాయిలో ప్రణాళిక రూపొందించవచ్చని, పరిస్థితులకు అనుగుణంగా ప్లానింగ్ చేసుకోవాల్సి ఉంటుందని ఆయా పార్టీల రాష్ట్రస్థాయి నాయకులు చెబుతున్నారు.

**- ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్ జర్నలిస్ట్, 9640466464**

# టిటిడి నిర్లక్ష్యమే కొంప ముంచింది

**మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలి - మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ డిమాండ్**

తిరుపతి: తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో టీటీడీ విజిలెన్స్, పోలీసుల వైఫల్యమే కారణమని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు . తిరుమలలో వైకుంట ద్వార దర్శనం సందర్భంగా తిరుపతిలో ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోగా 48 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై ఆయన గురువారం తిరుపతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వేలాది మంది భక్తులు టోకెన్ల కోసం కేంద్రాలకు రాగా కొద్ది మంది మాత్రమే అక్కడ పోలీసులు ఉండడంతో భక్తులను నియంత్రించలేకపోయారని ఆరోపించారు. వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లపై నెలరోజులుగా రోజుకో సమీక్షను నిర్వహించి చివరకు చేతులెత్తేయడంతో ఘటన జరిగిందని విమర్శించారు. పనిచేసేవారు తక్కువై, పర్యవేక్షించే వారు ఎక్కువయ్యారని పేర్కొన్నారు. చంద్రబాబుకు ఆర్భాటం ఎక్కువ, ఆచరణ తక్కువ ఉంటుందని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ సమర్ధవంతంగా పనిచేసిందని గుర్తు చేశారు. భక్తులకు మేలైన నిర్ణయాలే తీసుకున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు టీటీడీని రాజకీయ క్రీడా మైదానంగా మార్చివేశారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ తప్పిదమేనని అన్నారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి, క్షతగాత్రులకు రూ. 20 లక్షల పరిహారాని చెల్లించాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మాన్ని రక్షిస్తామన్న పవన్‌కల్యాణ్ ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

# తొక్కిసలాట ఘటనపై మంత్రుల విచారం

– మృతుల కుటుంబాలకు 25 లక్షల చొప్పున పరిహారం

తిరుపతి:తిరుపతి తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశికి ముందు ఇలాంటి ఘటన దురదృష్టకరమని మంత్రులు అన్నారు. తిరుపతి తొక్కిసలాటలో మృతిచెందిన వారికి ఏపీ ప్రభుత్వం సహాయం ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున సహాయం ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని మంత్రి వెల్లడిరచారు. తిరుపతి ఘటనలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులను రుయా ఆస్పత్రి వద్ద రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పార్థసారథి, ఆనం రామనాయణ రెడ్డి పరామర్శించారు. అనంతరం స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు పరామర్శించారు. ఆపై మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. బాధితులకు ప్రభుత్వం అండంగా ఉంటుందని మంత్రులు భరోసా ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు మంత్రి అనగాని తెలిపారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. తిరుపతి ఘటనలో కుట్రకోణం ఉందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలాగే బాధ్యతారాహిత్యంగా పనిచేసిన వారిపై చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం సొంతూర్లకు పంపుతామని, అలాగే గాయపడిన వారికి మెరుగైన చికిత్సకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడిరచారు. కాగా.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సాధారణ భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన టోకెన్ కేంద్రాల వద్ద తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో ఊపిరాడక అనేక మంది అల్లాడిపోయారు. ఈ ఘటనలో ఆరుగురు మృత్యువాత పడగా.. చాలా మంది గాయపడ్డారు.

# ఘటనపై చంద్రబాబు సీరియస్

- **తిరుపతి ఘటనలో నిర్లక్ష్యానికి మూల్యం**

మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తాం. తిమ్మక్క, ఈశ్వరమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి రూ.5 లక్షల చొప్పున సాయం చేస్తాం. గాయపడిన 33 మందికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున పరిహారం అందిస్తాం. బాధలో ఉన్నప్పటికీ స్వామివారి దర్శనం చేసుకోవాలనే సంకల్పం వారిలో ఉంది. 35 మందికి శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తాం' అని చంద్రబాబు తెలిపారు. ఇకపోతే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.. ఈ ఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీర్ణించుకోలేకపోతున్నారు.. ఘటనపై ఆరా తీసినప్పటి నుంచి సమీక్ష సమావేశం వరకు అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడుతూనే ఉన్నారు.. టోకెన్ల కోసం వచ్చి తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం.. ఇంకా కొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా.. బాధితులను పరామర్శించిన సీఎం చంద్రబాబు.. ఆ తర్వాత టీటీడీ పరిపాలన భవనంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. తొక్కిసలాట ఘటనతో పాటు రేపటి వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై కూడా చర్చించినట్టుగా తెలుస్తుండగా.. ఈ సమావేశంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకన్న చౌదరీ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరులు, ఎస్పీ సుబ్బారాయుడు, మంత్రులు సత్యకూమార్, నిమ్మల, ఇతర అధికారులు పాల్గొన్నారు..

తొక్కిసలాట సహా జరిగిన ఘటనలపై 40 నిమిషాలకుపైగా చర్చించారు..అయితే, టీటీడీ ఉన్నాధికారుల తీరుపై చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు .. సమీక్షలో టీటీడీ ఈవోపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.. అజాగ్రత్తగా ఉండడం వల్లే ఇంతటి దుర్ఘటన జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు.. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)ని ప్రక్షాళన చేస్తానన్న నమ్మకంతోనే ప్రజలు మాకు ఓట్లు వేశారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోమన్నారు.. అసలు దర్శన టోకన్ల కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఎందుకు పెట్టలేదు..? అని సమావేశంలో నిలదీశారు.. మరోసారి ఇలాంటి ఘటనలు జరిగితే ఏ మాత్రం సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. తిరుపతి తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిని వదిలే సమస్యే లేదని హెచ్చరించారు. టీటీడీ అధికారులపైనా సీఎం సీరియస్ అయ్యారు. ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కొత్త ప్రదేశంలో పంపిణీకి సిద్ధమైనప్పుడు అధికారులు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పలువురు అధికారులు సీఎంకి సమాధానం చెప్పారు. డిఎస్పీ వల్లే ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. భక్తులు మొదట ప్రశాంతంగానే ఉన్నారని.. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా డిఎస్పీ గేటు తెరవడంతో ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు సమధానమిచ్చారు. అనంతరం సీఎం బాధితులను కలిసేందుకు ఆస్పత్రికి వెళ్లారు. వాళు ్ళ ఎవరో పెట్టారని వీరీరు కూడా అదే ఫార్ములాను పాటించడమేంటని సీఎం ఫైర్ అయ్యారు. 'ఘటన జరకముందు చేస్తే అడ్మినిస్ట్రేషన్ జరిగాక చేస్తే గుడ్ అడ్మినిస్ట్రేషన్ ఎలా అవుతుంది? టెక్నాలజీని వాడుకుని టికెట్లు ఇవ్వడం తెలియదా? జేఈవోగా వీరీరు చేయాల్సిన బాధ్యత గుర్తులేదా? భక్తుల రద్దీనీ దృష్టిలో పెట్టుకుని టికెట్లు ఇవ్వాలని తెలియదా? భక్తుల నుంచి ఫిర్యాదు వస్తే వీరీరేం చేశారు? ఘటన తరువాత వీరీరు చేసింది ఏంటి? కనీసం వాట్సాప్ గ్రూప్ ద్వారా వీరీ సిబ్బంది అదేశాలు ఇవ్వలేరా?' అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు పరిశీలించారు. విజయవాడ నుంచి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి తిరుపతి వచ్చారు. నగరంలోని బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరఫున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. 'భక్తుల రద్దీ పెరుగుతుంటే తితిదే అధికారులు ఏం చేస్తున్నారు? ప్రతి ఒక్కరికీ చెబుతున్నా.. బాధ్యత తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలి. తమాషా అనుకోవద్దు' అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంబులెన్స్‌ల లభ్యత గురించి సీఎం ఆరా తీశారు. బైరాగిపట్టెడలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన.. కలెక్టర్, ఎస్పీపై, అలాగే టీటీడీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు కేటాయించిన పోలీసు అధికారికి ఎలాంటి జాగ్రత్తలు చెప్పారని అడిగారు. ఇది క్షమించాల్సిన తప్పు కాదన్నారు. టికెట్లు పంపిణీ కేంద్రంలో తొక్కిసలాటల నియంత్రణకు ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. ఇంతమంది అధికార యంత్రాంగం ఉండి టికెట్ల పంపిణీ ఎందుకు సవ్యంగా చేయలేకపోయారు?.. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ఎన్ని టికెట్లు జారీ చేశారు... ఘటనా స్థలానికి అంబులెన్స్ ఎన్ని గంటలకు వచ్చిందంటూ వరుసగా సీఎం ప్రశ్నలు సంధించారు. భక్తుల రద్దీ పెరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని.. పద్ధతి ప్రకారం పనిచేయడం నేర్చుకోవాలని హెచ్చరించారు. బాధ్యత తీసుకున్నవారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పరిమితికి మించి భక్తులను లోపలికి ఎందుకు పంపించారని అడిగారు. భక్తులను బయటకు వదిలేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి కదా అంటూ చంద్రబాబు ఫైర్ అయ్యారు. ఈ కేంద్రం వద్ద ఎందుకు ఫెయిల్యూర్ అయ్యారు. భక్తులను ఉంచేందుకు కొత్త ప్లేస్ ఎంపిక చేసుకున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి కదా. ఇక్కడ నియమించిన పోలీస్ ఆఫీసర్‌కు జాగ్రత్తలు చెప్పారా. ఆ గేటు తీస్తే తొక్కిసలాట జరుగుతుందని ఎందుకు ఊహించలేదు' అంటూ కలెక్టర్‌పై చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వెంట మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు. తిరుపతి తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిని వదిలే సమస్యే లేదని హెచ్చరించారు. టీటీడీ అధికారులపైనా సీఎం సీరియస్ అయ్యారు. ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కొత్త ప్రదేశంలో పంపిణీకి సిద్ధమైనప్పుడు అధికారులు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పలువురు అధికారులు సీఎంకి సమాధానం చెప్పారు. డిఎస్పీ వల్లే ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. భక్తులు మొదట ప్రశాంతంగానే ఉన్నారని.. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా డిఎస్పీ గేటు తెరవడంతో ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు సమధానమిచ్చారు. అనంతరం సీఎం బాధితులను కలిసేందుకు ఆస్పత్రికి వెళ్లారు. వాళ్ళు ఎవరో పెట్టారని వీరీరు కూడా అదే ఫార్ములాను పాటించడమేంటని సీఎం ఫైర్ అయ్యారు. 'ఘటన జరకముందు చేస్తే అడ్మినిస్ట్రేషన్ జరిగాక చేస్తే గుడ్ అడ్మినిస్ట్రేషన్ ఎలా అవుతుంది? టెక్నాలజీని వాడుకుని టికెట్లు ఇవ్వడం తెలియదా? జేఈవోగా వీరీరు చేయాల్సిన బాధ్యత గుర్తులేదా? భక్తుల రద్దీనీ దృష్టిలో పెట్టుకుని టికెట్లు ఇవ్వాలని తెలియదా? భక్తుల నుంచి ఫిర్యాదు వస్తే వీరీరేం చేశారు? ఘటన తరువాత వీరీరు చేసింది ఏంటి? కనీసం వాట్సాప్ గ్రూప్ ద్వారా వీరీ సిబ్బంది అదేశాలు ఇవ్వలేరా?' అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు పరిశీలించారు.

**IN THE COURT OF THE HON'BLE MACT-CUM- II ADDL.CHIEF JUDGE, CITY CIVIL COURT**
AT: HYDERABAD.

**M.V.O.P.No 563 OF 2024**

Between:

Yelakala Aparna ......Petitioner

**AND**

Patibandla Suhasini and Others. .......Respondents

To,
1.Patibandla Mohan Rao, S/o.Koti Lingaiah, Occ: Rider of Auto bearing No. TS-07-UM-5278,R/o.H.No. 458,Sadhuvaripalem, Zarugumalli,Prakasham Dist ...R3

Please take notice that the above named petitioners filed Original Petition against you and others for claiming compensation U/S.166 of M.V.Act. The said matter is posted for your appearance and counter on 24.1.2025 at 10.30 am either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

**(BY ORDER OF COURT)**
M.Srinivas,
Advocate,
FlatNo.403,
RK Residency,
Medipally,
Hyderabad

# ఒక్కో సినిమాకు ఒక్కో తీరా..?

- **గేమ్ ఛేంజర్‌కు ఎందుకు అదనపు షోలు**
- **సీఎం రేవంత్‌పై ఫైర్ అయిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్**



**హైదరాబాద్, జనవరి9 (ఆర్ఎన్ఎ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు నాల్కల ధోరణి మరోసారి నిరూపితమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. గేమ్ ఛేంజర్ సినిమాకు ఎందుకు అదనపు షోలు..? టికెట్ రేట్ల పెంపు ఎందుకు..? అని దేశపతి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. గేమ్ ఛేంజర్ సినిమాకు టికెట్ల రేట్ల పెంపు, అదనపు షోలకు అనుమతిస్తూ జారీ చేసిన జీవోతో రేవంత్ రెడ్డిది రెండు నాల్కల ధోరణి అని అర్థమైపోయింది. టికెట్ల పెంపుదల ఉండదు అని అసెంబ్లీ సాక్షిగా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. ఆయన ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు. ఈ జీవోపై వివరణ ఇవ్వాలి. గేమ్ ఛేంజర్ సినిమా వచ్చేసరికి రేట్ల పెంపుదలకు అవకాశం ఇచ్చారు. ఆయనకు ప్రత్యేకమైన ప్రివిలేజ్ ఎందుకు..? ఇక నుంచి బెనిఫిట్ షోలు, అదనపు షోలు ఉండవని సీఎం నెల రోజుల క్రితం అసెంబ్లీలో ప్రకటించారు. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు ప్రివిలేజ్ ఇస్తున్నారు అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. నిజానికి దిల్ రాజు అనే వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడు కూడా కలిసి రాలేదు. ఏ ఒక్క రోజు కూడా తెలంగాణకు అండగా నిలబడలేదు. సంక్రాంతికి వస్తున్నాం ఫంక్షన్‌లో తెలంగాణ కల్చర్‌ను దిల్ రాజు అవమానించాడు. ఆయనకు ఆంధ్రాలోనే సినిమాలకు వైబ్ ఉంటుందట. తెలంగాణలో వైబ్ ఉండదట. అయితే తెలంగాణలో సినిమాలు మానుకో దిల్ రాజు. కల్లు, మాంసం దుకాణాలు పెట్టుకో.. ఇక్కడ వైబ్ ఉంటుంది. నీకు కావాల్సింది వైబ్ కదా. ఇక్కడి సినిమాలకు వైబ్ ఉండదని అంటున్నవ్ కదా.. అని దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. సినిమా టికెట్ రేట్లు పెంచమన్న రేవంత్ రెడ్డి పూటకోమాట మార్చుతున్నాడు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి టికెట్ రేట్ల పెంపుదల ఉండదని ప్రకటించారు. మరి దీనిపై సమాధానం చెప్పాలి. సినిమాలు విడుదలైతే టికెట్ రేట్లు పెంచి పేద ప్రజల జేబులు లూటీ చేయొద్దన్నాడు రేవంత్ రెడ్డి. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు పెంచాల్సిన అవసరం వచ్చింది. నిజాయితీ లేని ముఖ్యమంత్రి, మంత్రలు ఉండటం దురదృష్టకరమని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## నల్లగొండలో దొంగలు బీభత్సం

**నల్లగొండ, జనవరి9 (ఆర్ఎన్ఎ):** నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకొని పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే..మునుగోడు మండల కేంద్రంలో దొంగలు హడలెత్తించారు. వరుసగా ఐదు చోట్ల చోరీకి పాల్పడ్డారు. దుండగులు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీకి పాల్పడ్డారు. మండల కేంద్రానికి చెందిన నాగరాజు స్వీట్ హౌస్‌లో రూ.70,000 నగదు, వారి ఇంట్లోనే 12 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. వడ్డెర గూడెంకు చెందిన ముద్దంగుల నర్సింహ ఇంట్లో రెండు లక్షల యాభై వేల నగదు అపహరించినట్లు సమాచారం. ఇదే గ్రామానికి చెందిన రాసమల్ల శ్రీరాములుకు చెందిన బైక్ అపహరణకు గురైంది. మునుగోడు లోని వెనిగల పురుషోత్తమ్ ఇంట్లో రూ.60,000 నగదు, అరకిలో వెండి ఎత్తుకెళ్లారు. ఫారెస్ట్ ఆఫీస్‌లో సైతం దొంగతనం జరుగడం విశేషం. కాగా, వరుస దొంగతనాలతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతు న్నారు. నిందితులను త్వరగా పట్టుకొని రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా



**హైదరాబాద్,జనవరి 9 (ఆర్ఎన్ఎ):** విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా నియమితులయ్యారు. 2003 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాణా.. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా భాద్యతలు నిర్వహిస్తున్నారు. అయితే విద్యాశాఖ సెక్రెటరీగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్‌లో టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించింది. దీంతో ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తాజాగా యోగితా రాణాను సెక్రెటరీగా నియమించడంతో శ్రీధర్‌ను ఆ బాధ్యతల నుంచి విద్యాశాఖ రిలీవ్ చేసింది. కాగా, ఎన్. శ్రీధర్‌కు గనుల శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా 2006 బ్యాచ్‌కు చెందిన కే. సురేంద్ర మోహన్‌ను రవాణా శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీచేశారు. యోగితా రాణా.. 2003 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి. 2002లో సివిల్ సర్వీసెస్‌లో మూడో ప్రయత్నంలో ఐఆర్‌టీఎస్‌కు ఎంపికయ్యారు. 2003లో సివిల్స్‌లో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడంతో విశాఖ జిల్లాలో ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్‌గా, రంపచోడవరం ఐటీడీఏ పీఓగా పనిచేశారు. ఆ తర్వాత యూఎన్‌డీపీలో మూడున్నరేండ్లు బాధ్యతలు నిర్వహించారు. 2017లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ 'ఈ-నామ్' అమలులో జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.

## తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదుష్టకరం : శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి9 (ఆర్ఎన్ఎ):** తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం, బాధాకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. తొక్కిసలాటలో చనిపోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, టీటీడీ బోర్డుకు విజ్ఞప్తి.. ఇలాంటి ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలి. లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. తిరుమల బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి సందర్భాల్లో అత్యధిక భక్తులు తెలంగాణ, తమిళనాడు నుంచి భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ రెండు రాష్ట్రాలతో మాట్లాడి అదనపు సిబ్బందిని సమకూర్చుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. గాయపడిన వారికి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు పంపించాలని కోరుతున్నాం అని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. హైదరాబాద్‌లో టీటీడీ కార్యాలయం ఉంది. ఇక్కడ బుకింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తే ఇలాంటి పరిస్థితి తలెత్తదు. టోకెన్లు దొరక్కపోయినా చాలా మంది వెళ్లడంతో తొక్కిసలాట జరిగే అవకాశం ఉంది. కాబట్టి హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో టోకెన్లు ఇవ్వాలి. తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతించాలన్న ప్రతిపాదనను టీటీడీ బోర్డు స్వీకరించినందుకు సంతోషం. తమ వ్యాఖ్యలపై రకరకాల విమర్శలు వచ్చినప్పటికీ మేం అడిగిన దాంట్లో ధర్మం ఉందని న్యాయం చేశారు. తెలంగాణలో చాలా వరకు ప్రతి ఇంటి దైవం వెంకటేశ్వర స్వామి కాబట్టి.. దర్శనాల టోకెన్ల కోసం తెలంగాణలో కూడా కౌంటర్లు ఏర్పాటు చేయండి. తెలంగాణ భక్తులు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



## తిరుపతి ఘటనపై సీఎం చంద్రబాబుకు నివేదిక

**అమరావతి, జనవరి9 (ఆర్ఎన్ఎ):** తిరుమలలో తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అధికారులు నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. డీఎస్పీ అత్యుత్సాహం వల్ల ఒక్కసారిగా భక్తులు రావడంతో తొక్కిసలాట జరిగిందని.. ఘటనపై డీఎస్పీ సరిగా స్పందించలేదని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. 'ఎస్పీ వెంటనే సిబ్బందితో వచ్చి భక్తులకు సాయం చేశారు. అంబులెన్స్ వాహనాన్ని టికెట్ కౌంటర్ బయట పార్క్ చేసి డ్రైవర్ వెళ్లిపోయాడు. 20 నిమిషాల పాటు డ్రైవర్ అందుబాటులోకి రాలేదు. డీఎస్పీ, అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే భక్తులు చనిపోయారు' అని నివేదికలో వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ ఘటన జరిగిన తర్వాత డీఎస్పీ తీరుపై ఎస్పీ సుబ్బారాయుడుకు కలెక్టర్ ఫిర్యాదు చేశారు. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మృతి చెందారు.ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు.. డీజీపీ, టీటీడీ ఈవో, తిరుపతి కలెక్టర్, ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఘటనకు కారణాలు, ప్రస్తుత పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు ఎందుకు చేయలేదని అధికారులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

## మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

- **కోకాపేటలోని ఆయన గృహం వద్ద భారీగా మోహరించిన పోలీసులు**



**హైదరాబాద్, జనవరి 9 (ఆర్ఎన్ఎ):** బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు, నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు కొనసాగిస్తున్నది. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు విధిస్తూ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నది. ఇందులో భాగంగా సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం ఉదయంమే కోకాపేటలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. హరీశ్‌రావును కలవడానికి కూడా ఎవరినీ అనుమతించడం లేదు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నేతల ను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. కాగా, ఏసీబీ విచారణకు న్యాయవాదితో వెళ్లేందుకు హైకోర్టు అనుమ తించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం కేటీఆర్ వెంట న్యాయవాదిని అనుమతించకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేటీఆర్‌ను విచారించే ఏసీబీ కార్యాల యంలో దర్యాప్తు గదికి పకనే ఉన్న గ్రంథాలయ గదిలో న్యాయవాది ఉండేందుకు అనుమతించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు ప్రక్రియను ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలన్న ప్రతిపా దన పట్ల సానుకూలంగా స్పందించలేదు. ఈ నెల 6న ఏసీబీ దర్యాప్తుకు న్యాయవాదిని వెంటబెట్టుకుని వెళ్తే పోలీసు లు అనుమతించకపోవడాన్ని సవాలు చేస్తూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం భోజన విరామ సమయంలో హైకోర్టు అత్యవసర విచారణ జరిపింది.

**ICICI Home Finance** | **కార్పొరేట్ కార్యాలయం:** ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి కుర్లా రోడ్, జె.బి.నగర్, అంధేరి (ఈస్ట్), ముంబై - 400 059, ఇండియా.
**బ్రాంచ్ ఆఫీస్:** గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-500003. **బ్రాంచ్ ఆఫీస్:** ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి, డా॥ ఎస్.వి.రమేష్ కాంప్లెక్స్, 13-1, 54, మెయిన్ రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్- 533001.

ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(8)తో చదువబడు నిబంధనల క్రింద ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.**

దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి అమ్మకం కొరకు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి) వారు పలుమార్లు ఇ-వేలం నిర్వహించినారు. అయినప్పటికీ అన్ని ఇ-వేలములు విఫలమైనాయి. ఇప్పుడు సదరు ఆస్తిని మొత్తం రూ.30,00,000/-, రూ.15,00,000/- కొరకు కొనుగోలు చేయుటకు ఆఫర్‌తో ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి వారిని ఆసక్తి గల కొనుగోలుదారులు సంప్రదించవచ్చును. కావున సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన సంక్షిప్త వివరాల ప్రకారం ప్రైవేట్ ఒప్పందం ద్వారా వాటిని "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును. వాటి వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ద వారసుల పేరు రుణ ఖాతా నెం. | తెలిసిన తాకట్టు రుణ భారముల ఏవైనా ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరాలు | బకాయి మొత్తం | రిజర్వు ధర / బయానా | ఆస్తి తనిఖీ తేది మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేది కంటే ఒక రోజు ముందు | SARFAESI దశ |
|---|---|---|---|---|---|---|---|---|
| (A) | (B) | (C) | (D) | (E) | (F) | (H) | (I) | (J) |
| 1 | కొంపల్లి రాజా రమేష్ (రుణగ్రహీత) కొంపల్లి బాల శ్రీ (సహ-రుణగ్రహీత) LHDSK00001405934 | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, జిహెచ్‌ఎంసి సర్కిల్-2 క్రింద, ఉప్పల్ గ్రామం, చాకలి బస్తీ, నెం. 2-11-52/1 దక్షిణ పోర్షన్ (పిటిఐఎన్ నెం. 1020203680) గల గృహం. | రూ. 50,98,242/- 24 డిసెంబర్, 2024 | రూ. 30,00,000 / రూ. 3,00,000 | 21 జనవరి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 28 జనవరి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 27 జనవరి, 25 | భౌతిక స్వాధీనత |
| 2 | సత్య లావణ్య శ్రీరామ్ (రుణగ్రహీత) యాళ్ల నాగ దుర్గా లక్ష్మీ (సహ-రుణగ్రహీత) LHRJY00001281122 | తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్, ప్లాట్ నెం.4, ఆర్ఎస్ నెం. 226/3. | రూ. 11,11,388/- (6 జనవరి, 25 నాటికి) | రూ. 15,00,000/- / రూ. 1,50,000/- | 21 జనవరి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 28 జనవరి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 27 జనవరి, 25 | భౌతిక స్వాధీనత |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ (URL Link-eauctions.samil.in)లో నిర్వహించబడుతుంది. కాగోరు బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో బయానా (ఇఎండి) RTGS/ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇని చూడండి)ను **27 జనవరి, 25న సా. 04:00 గం.లకు** లేదా అంతకంటే ముందు దాఖలు చేయవలెను. కాగోరు బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద **27 జనవరి, 25న సాయంత్రం 05.00 గం.లకు** లేదా అలోగా దాఖలు చేయవలెను. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద చెల్లించబడేలా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- ఆక్షన్"** పేరున నేషనలైజ్డ్/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఉండవలెను.
పైన తెలిపిన విధముగా ఆసక్తి గల కొనుగోలుదారులచే ఆఫర్ చేయబడిన మొత్తం కంటే అత్యధిక బిడ్లను దాఖలు చేయవల్సిందిగా సాధారణ ప్రజలను కోరడమైనది. ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి వారిచే స్వీకరించబడిన పైన తెలిపిన ఆసక్తి గల కొనుగోలుదారుచే ఆఫర్ చేయబడిన మొత్తం కంటే అత్యధిక బిడ్లు రానిచో, తనఖా పెట్టిన ఆస్తి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(8) ప్రకారం సదరు ఆసక్తి గల కొనుగోలుదారుకు విక్రయించబడునని తెలియజేయడమైనది.
తనిఖీ, అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులకు లేదా బిడ్ల దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణల కొరకు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారిని 9920807300** పై సంప్రదించగలరు.
ఎటువంటి తదుపరి కారణాలను తెలుపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి కలదు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://www.icicihfc.com/ని దర్శించగలరు.
తేదీ: 10.01.2025 అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
ప్రదేశం: తూర్పుగోదావరి, మల్కాజ్‌గిరి CIN: U65922MH1999PLC120106

## తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- **మృతుల కుటుంబాలకు ముర్ము, మోడీల సంతాపం**

**న్యూఢిల్లీ,జనవరి 9(ఆర్ఎన్ఎ):** బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చాలా మంది మరణించారని తెలిసి బాధపడ్డాను. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ పై ఒక పోస్ట్‌లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల సంతాపం తెలిపారు. ఈ మేరకు ఎక్స్ పై ఒక పోస్ట్‌లో ప్రధానమంత్రి కార్యాలయం ఇలా పేర్కొంది. 'ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. తమ సన్నిహితులను మరియు ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల నా సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది.' అని పేర్కొన్నారు. తిరుమల కొండలపై వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల కోసం బుధవారం రాత్రి వందలాది మంది భక్తులు పోటీ పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు.

## తిరుపతి ఘటనపై పురంధేశ్వరి దిగ్భ్రాంతి

- **బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**అమరావతి,జనవరి 9(ఆర్ఎన్ఎ):** తిరుపతి తోపులాటలో భక్తుల మృతిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయాలైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. తిరుమల తిరుపతి చరిత్రలో ఇటువంటి దుర్ఘటన ఎప్పుడూ జరగలేదన్నారు. ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అందరిపైనా పాలక మండలి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం తిరుపతిలోని విష్ణు నివాసం దగ్గర జరిగిన తోపులాటలో భక్తులు మృతి చెందడంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టోకెన్ల కోసం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చిన సందర్భంలో చోటుచేసుకున్న ఘటనలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తన హృదయాన్ని కలచి వేసింది అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. బాధితకుటుంబాలకు అన్ని విధాలా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దేవుడా క్షమించు తగిన ఏర్పాట్లు చేయలేకపోయామంటూ నిర్వేదం వ్యక్తం చేశారు.

## ఆర్‌బీ ఇండస్ట్రియల్ జిన్నింగ్ మిల్‌లో భారీ అగ్ని ప్రమాదం



**కుమ్రం భీం ఆసిఫాబాద్, జనవరి 9 (ఆర్ఎన్ఎ):** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఇందానీ ఎక్స్ రోడ్ వద్ద గల ఆర్ బి ఇండస్ట్రియల్ జిన్నింగ్ మిల్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పత్తి లోడుతో వచ్చిన వాహనకి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని వాహనంలోని పత్తితో పాటు మిల్లులో ఉన్న పత్తి దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నీటి సంపులో పడి కూలీ మృతి

**జగిత్యాల, జనవరి9 (ఆర్ఎన్ఎ):** బతుకుదెరువు కోసం వలస వచ్చిన ఓ కూలీ నీటి సంపులో పడి అర్ధాంతరంగా తనువు చాలించాడు. ఈ విషాదకర సంఘటన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బిహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలీ సచిన్ చౌదరి(38) కొద్ది రోజుల నుంచి స్థానిక శివరామకృష్ణ ఆగ్రో ఇండస్ట్రీ రైల్ మిల్లులో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అతను బాయిలర్‌కు వాడే నీటి సంపు వద్ద వద్ద కూర్చొని ఉండగా ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ అమరుడు రాజ్‌కుమార్ చారి

**నర్సంపేట, జనవరి 9(నినాదం ):**
స్థానిక నర్సంపేట పట్టణానికి చెందిన తెలంగాణ అమరవీరుడు తోగిటి రాజ్ కుమార్ చారి 35 వ జయంతి సందర్భంగా జనతా యూత్ వారి ఆధ్వర్యంలో పట్టణం లోని తోగిటి రాజ్ కుమార్ చారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా గురువారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరుల త్యాగాలను స్మరించారు. ఈ కార్యక్రమంలో జనతా యూత్ అధ్యక్షుడు శ్రీరామోజు మురళి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణా కోసం పెట్రోల్ పోసుకొని నిప్పం టించుకొనిరాజకుమార్ చారి ప్రాణాలుఅర్పించుకున్నాడన్నారు.ఎందరో యువకుల త్యాగాల ఫలితంగా తెలంగాణా రాష్ట్రం సిద్దించిచ్చిందని మురళి తెలిపారు. ఈ కార్యక్రమం లో నెల్లుట్ల శివకుమార్, కోమండ్ల గణేష్, గంప కమల్, మొగిలిచెర్ల రాము, సంగినేని నిఖిల్, తొగిటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీని త్వరగా పూర్తి చేయండి

- ఏటూరు నాగారం వద్ద స్పైస్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి
- రైతు కమిషన్ చైర్మన్ ని కోరిన నాసిరెడ్డి సాంబశివరెడ్డి



మంగపేట, జనవరి 09 ( నినాదం న్యూస్ ) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియను వేగవంతం చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డిని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి కోరారు. గురువారం నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి పసుపు పరిశోధనా స్థానం సందర్శన కార్యక్రమంలో భాగంగా సాంబశివరెడ్డి కోదండరెడ్డితో భేటీ అయి వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. రైతు రుణమాఫీ పూర్తికాక రైతాంగం అనేక ఆర్థిక, కష్ట, నష్టాలను ఎదుర్కొంటుందని, రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసేందుకు చివరి విడత నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఏటూరు నాగారం వద్ద స్పైస్ పార్క్ ఏర్పాటు చేసి సుగంధ పారిశ్రామిక వాడని అభివృద్ధి చేయాలని కోరారు. త్వరలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో పర్యటనకు రావాలని రైతు కమిషన్ చైర్మన్, సభ్యులను సాంబశివ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి సాంబశివరెడ్డి సుగంధ ద్రవ్యాలను బహుకరించారు. అనంతరం తెలంగాణ స్టేట్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డిని సాంబశివరెడ్డి కలిసి గోవిందరావుపేట తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ప్రాసెసింగ్ ప్లాంటు సందర్శనకు విచ్చేయాలని, తెలంగాణ స్టేట్ సీడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వరి విత్తన ఉత్పత్తి విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ అగ్రీ ఫౌండేషన్ వైస్ చైర్మన్ పచ్చిపులుసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వనం వీడి జనంలోకి రావాలి

### - మావోయిస్టు కుటుంబానికి ఎస్పీ పరామర్శ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
ఉద్యమంపేరుతో అడవిబాట పట్టి అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య వనం వీడి జనంలోకి రావాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గత 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేత మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. గురువారం భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన అజ్ఞాత మావోయిస్టు మచ్చ సోమయ్య ఇంటికి వెళ్లి ఆయన భార్య సుగుణమ్మకు దుప్పట్లు, మెడికల్ కిట్, నిత్యావసర సరుకులను అందజేసి ఆయన అజ్ఞాత మావోయిస్టు కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి జీవనోపాధి, కుటుంబ పరిస్థితి, కుటుంబ నేపథ్యం, పిల్లల పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య కుటుంబ సభ్యులకు ఏలాంటి సమస్యలు ఎదురైన అవసరమైన వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ఈ సందర్బంగా పేర్కొన్నారు. తెలంగాణ పోలీసుల నిఘా పటిష్ఠంగా ఉందని, ఇప్పటికే తెలంగాణకు చెందిన అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లలో హతమయ్యారని అన్నారు. అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, సోమయ్య ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే ఆయనపై ఉన్న రివార్డ్, ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, డిఎస్పి ఏ. సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మహాముత్తారం, జనవరి 09(నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యా లయం ఆవరణలో తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బంది కారోబార్, బిల్ కలెక్టర్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండ ర్‌ను ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కాంతల శ్రీనివాసరెడ్డి, మండల కోఆర్డినేటర్ పులియాల రాజుతో పాటు వివిధ గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప



**చౌటుప్పల్ జనవరి 9(నినాదం న్యూస్):**
కంతమహేశ్వర స్వామి సన్నిధానం స్వాముల మండల దీక్ష పూర్తి చేసుకున్ని గురువారం శబరిమలై యాత్ర కు బయల్దేరడం జరిగింది. ఈ సందర్భంగా 48 రోజులు నిత్య అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన అన్న ప్రసాద దాతలు మీసాల రవి,నేళ్ళికంటి హరిప్రసాద్,దేప శ్యాంసుందర్ ముదిరాజ్,ముదిగొండ మహేష్ లకు సన్నిధాన స్వాములు చిరు సన్మానం చేసి ఆశీర్వాదాలు అందించారు.శ్యాంసుందర్ మాట్లాడుతూ నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్షపరులకు అన్న ప్రసాదం చెయ్యడం చాలా సంతోషంగా ఉందని కోనియడారు ఈ కార్యక్రమంలో ఆకుల ఉప్పలయ్య పబ్బు శ్రీనివాస్ గౌడ్ ఊదరి లింగస్వామి పల్లెకాడు దర్శన్ ఊదరి తిరమలేష్ దోనూరి మల్లారెడ్డి బుర్ర మహేష్ వెయ్యల బ్రహ్మయ్య దౌడి లింగస్వామి బుర్ర శివ కుమార్ ముద్దం చింటు సాయి సోమరాజు రాకేష్ శివ లింగస్వామి మహేష్ ప్రకాష్ శశి ప్రణయ్ ఉదయ్ కిరణ్ మణితేజా అభి శివతేజ్ స్వాతి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించి నమ్మకాన్ని పెంచాలి

- సాధారణ కాన్పులు జరిగేలా చొరవ చూపాలి
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూధన్



**భూపాలపల్లి, జనవరి 9 (నినాదం న్యూస్):**
ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంపొందించేలా పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూధన్ అన్నారు. గురువారం జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన రివ్యూమీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, సమయపాలన పాటించాలని, గూగుల్ టైం పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులోపెట్టాలని సూచించారు, ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలను ఫస్ట్ ట్రైమ్ మినిస్టర్ లో నమోదు చేసుకోవాలని వారికి అన్ని విధాల సేవలను అందించి ప్రభుత్వ ఆస్పత్రికి డెలివరీకి వచ్చినట్లు చూడాలని, అలాగే సాధారణ కాన్పులు జరిగేలా చొరవ చూపాలన్నారు. ఐఎమ్ఆర్, ఎంఎంఆర్ రేటును తగ్గించాలని సూచించారు. చిన్నపిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు వందశాతం అందుబాటులో ఉండాలని, క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలన్నారు. క్షయ వ్యాధిని నమోదు చేయడంలో వెనకబడి ఉన్నామని ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎన్సిడి, డయాబెటిక్ హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా మందులు అందించా లని, పాలిటివ్ కేర్ పేషెంట్ వద్దకు వెళ్లి ఏ విధంగా సర్వీస్ ఇస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. 24గంటలు ఆస్పత్రులలో ఇద్దరూ డాక్టర్లు ఉండా లని, అందుకు కావలసిన ఏర్పాట్లను చూడాలని ఆదేశించారు. ప్రతి పిహెచ్సిలో సబ్ సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలన్నారు, ట్రైబల్ పీహెచ్సీలు అంబటిపల్లి, ఆజాంనగర్, మహ ముత్తారంలలో కళాజాతర ప్రోగ్రాం ద్వారా ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతి పీహెచ్సీల పరిధిలో ఉన్న ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స కేంద్రం అని బోర్డు పెట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పిఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్ , డెమో శ్రీదేవి, డిపిహెచ్ఎన్ ఓ శౌరిల్లమ్మ, ఎంఓలు, ఫార్మసిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి బదిలీ నిలిపివేయాలి

- వ్యక్తిగత స్వార్ధపరుల కోసం పార్టీని విస్మరించడం సరికాదు
- తప్పుడు సమాచారంతో హై కమాండ్ నిర్ణయం బాధాకరం
- భగవాన్ రెడ్డి, నర్సింహరావు లను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి
- కమలాపురం కాంగ్రెస్ నాయకుల మూకుమ్మడి తీర్మానం



**మంగపేట, జనవరి 09 ( నినాదం న్యూస్ ) :**
కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది నర్సింహరావు, తూడి భగవాన్ రెడ్డిలు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం హై కమాండ్ కు ఇచ్చిన తప్పుడు సమాచారంతో కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి జంపాల అరుణ్ కుమార్ ను అర్ధాంతంగా బదిలీ చేయడం సరికాదని కమలాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం కమలాపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల అత్యవసర సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు బెవర సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా జంపాల అరుణ్ కుమార్ జాయిన్ అయినప్పటి నుండి గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ గ్రామంలో సమస్యలు పరిష్కరిస్తున్నారని, గ్రామాభివృద్ధికి పాటు పడుతున్నాడని అన్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది నర్సింహరావు, తూడి భగవాన్ రెడ్డిలు తమకు పంచాయతీ కార్యదర్శి పనులు ఇవ్వడంలేదనే అక్కసుతో, గ్రామాభివృద్ధి అడ్డుకోవాలనే మూర్ఖపు ఆలోచనతో మంత్రి సీతక్కకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి పంచాయతీ కార్యదర్శిపై తప్పుడు సమాచారం ఇచ్చి పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయించారని అన్నారు. మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ నిజ నిజాలు తెలుసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి బదిలీ విషయంలో హై కమాండ్ ఆలోచన చేసి కార్యదర్శి బదిలీని నిలిపివేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న పెద్ది నర్సింహరావు, తూడి భగవాన్ రెడ్డిలను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను మూకుమ్మడిగా వ్యతిరేకించి కార్యక్రమాలను బహిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా పున్నారావు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య , మాజీ ఎంపీటీసీలు లావుడ్యా శ్యాం లాల్ ,చింతా సురేష్ ( సుబ్బు ), గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు తలారి గోపాలరావు, ఎండి.మహమ్మద్, ఆకు అశోక్, అజ్మీరా రాజు, పాడి చలపతిరావు, గాజర్ల రాజు, అప్పారావు, మూర్తి, మహిళా నాయకురాళ్ళు చింతా చంద్రావతి, పర్వీన్, మిరియాల శైలజా రెడ్డి, వడ్లకొండ భవాని తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. .

## ప్రజా అవసరాల పనుల్లో జాప్యం చేయవద్దు

- పీహెచ్‌సీల నిర్మాణ పనులను వేగవంతం చేయండి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**భూపాలపల్లి, జనవరి 9, (నినాదం న్యూస్):**
ప్రజా అవసరాల పనుల్లో జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతి రాజ్, టిజియం ఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారు లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనుల్లో జాప్యం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. భాగిర్తి పేట, చెన్నపురం, రంగయ్యపల్లి, సుల్తాన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నవంబర్ 2022 సంవత్సరంలో పూర్తి చేయాల్సి ఉందని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసినా ప్రజావసరాల పనుల్లో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యం కారణంగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందడంలో ఆటంకం కలుగుతోందని అన్నారు. తక్షణమే కాంట్రాక్టర్ ను మార్చి పనులు ప్రారంభించాలని, కొత్త కాంట్రాక్టర్ల ద్వారా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తాడిచర్ల, మహాముత్తారంలో వైద్యుల నివాస గృహాలు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గోరి కొత్తపల్లి, జడలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభించాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మల్హర్ మండలం వల్లంకుంటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. నీతి ఆయోగ్ నిధులతో వైద్య శాఖకు మంజూరు చేసిన పరికరాలు వినియోగంపై నివేదికలు అందచేయాలని వైద్యాదికారులను ఆదేశించారు. పలిమేల,ఘోరి కొత్తపల్లి మండలాల్లో 108 అంబులెన్స్ లు మంజూరుకు ప్రతిపాదనలు అంద చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధినపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, పిఆర్ఈ ఈ వెంకటేశ్వర్లు, సిపిఓ బాబురావు, టిజిఎంఐడిసి డిఈ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగుపల్లి విద్యార్థుల క్షేత్ర పర్యటన



**మహాముత్తారం, జనవరి 09 (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో తొమ్మిది, ఎనిమిది తరగతి చదువుతున్న విద్యార్థులు క్షేత్ర పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా ఒంటెల మధుకర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం సందర్శించి నారు మడులు, నారు పిడసలు నాటు వేసే విధానంను యజమాని, వ్యవసాయ కూలీలతో తెలుసుకున్నారు. స్వయంగా బయాలజీ టీచర్ కామిడి సతీష్ రెడ్డి, విద్యార్థులు అర గంట పాటు వరి పొలంలో నాటు వేశారు. ఈ సంధర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ బయాలజీలోని పొలం పనులు పాఠం ఆధారంగా పాఠశాలలో వారికి పాఠం బోధించి ప్రత్యక్ష అనుభవం కోసం వ్యవసాయ క్షేత్రంలోకి తీసుకెళ్లడం జరిగిందని, కూలీలతో విద్యార్థులు ముచ్చటించి కూలీ రేట్లు, ఎలా నాటు వేస్తారో తెలుసుకున్నారని ఆయన వివరించారు. అంతేకాకుండా యజమాని వాడిన వడ్ల రకం గూర్చి తెలుసుకుని చక్కని అనుభూతిని పొందారని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్ ద్వారా గ్రామంలోని వ్యవసాయ పనుల గూర్చి అవగాహన కలుగుతుందని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ ఈ సందర్బంగా తెలిపారు.

## గత బిఆర్ఎస్‌లో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు



**కోదాడ/అనంతగిరి, జనవరి 9 (నినాదం న్యూస్):**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం అనంతగిరి మండలం పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులనుండి మంజూరైన 35 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవనాలకు, అంతర్గత సిసి రోడ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. గౌండ్రియాల గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షలతో గ్రామపంచాయతీ నూతన భవనం, శాంతినగర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 12 లక్షలతో అంగన్వాడి భవనం శంకుస్థాపన, పాలారం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 32 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం అంగనవాడి భవనాలు, అదే గ్రామంలో సిఆర్ఆర్ నిధుల నుండి కోటి 70 లక్షలతో పాలవరం నుండి కిష్టాపురం వరకు బిటి రోడ్డుకు శంకుస్థాపన, అదే గ్రామంలో ఎంఆర్ఆర్ నిధుల నుండి కోటి 62 లక్ష రూపాయలతో పాలవరం నుండి వయా రంగయ్య గూడం మీదుగా సిఏడి రోడ్డు వరకు బిటి రోడ్డుకు శంకుస్థాపన, అనంతరం పాలవరం తండాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 32 లక్షలతో గ్రామపంచాయతీ భవనం అంగన్వాడి భవనాలకు శంకుస్థాపన చేశారు. వసంతాపురం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 22 లక్షలతో గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వం గ్రామాలను నిర్వీర్యం చేసిందన్నారు.

## సూర్య సేన దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన బత్తుల విప్లవ్ కుమార్



**చౌటుప్పల్ ప్రతినిధి,జనవరి 09 (నినాదం న్యూస్ ):**
నూతన సంవత్సర సూర్య సేన దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిజాన్ని ప్రజలకు ,ప్రభుత్వానికి, అధికారులకు మధ్య వారధిగా ఉండి నిష్పక్షపాతంగా వార్తలు తమ పత్రిక ద్వారా తెలియజేస్తున్న సూర్య సేన దినపత్రిక యాజమాన్యానికి, చౌటుప్పల్ సూర్య సేన దినపత్రిక పాత్రికేయులు ఎర్రసాని సతీష్ యాదవ్ కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.మునుముందు వారు ఇలాంటి వార్తలని ప్రచురించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ నూతన సంవత్సరం చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని కాంక్షిస్తూ మున్సిపాలిటీ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షల తో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సూర్య సేన దినపత్రిక చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ పాత్రికేయులు ఎరసాని సతీష్ యాదవ్ బత్తుల విప్లవ్ కుమార్ ని శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద గల్ల సతీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ చౌటుప్పల్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్, షాది ఖానా చైర్మన్ ఎస్కే కరీం, ఊదరి శ్యామ్, ఉష్కా గుల శ్రీనివాస్, ఎండి ఎజాస్, చాంద్ పాషా, ఎరుకల సాయి, మలిగ మల్లేశం, మైలారం రాఘవేంద్ర, మైలారం రఘు, చెవగొని మహేష్, కానుగు శేఖర్, పూదరి శంకర్ ఎలక రాజు మల్లేష్, నాగిళ్ల రామచంద్రం, ఊదరి లోకేష్, ఊదరి యాదయ్య పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం ఎదుట త్రిపుల్ ఆర్ భూనిర్వాసితుల ధర్నా




చౌటుప్పల్,జనవరి9 (నినాదం న్యూస్): చౌటుప్పల్, వలిగొండ మండలాల త్రిపుల్ ఆర్ భూనిర్వాసితులు గురువారం చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం వద్ద బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ త్రిపుల్ అర్ అల్కెన్మెంట్‌ను ఓఆర్ఆర్ నుండి 28కి.మీ చేయడం వలన ప్రభుత్వానికి వచ్చి లాభమేంటి, 40 కిలోమీటర్లు చేస్తే వచ్చే నష్టం ఏంటి చెప్పాలన్నారు. అటవీశాఖ భూమి తీసుకుంటే ఆ భూమిలో ఉండే మొక్కలు పోవడం వలన పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని పోయిన దానికి నాలుగు రెట్లు చెట్లు భూమిని రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖకు కేటాయించినప్పుడు, రైతులు కోల్పోతున్న భూములకు ఎందుకు భూములను కేటాయించడం లేదని, వ్యవసాయం వలన ఏమన్నా పర్యావరణ దెబ్బతింటుందా? రైతులేమన్న వ్యవసాయ భూములలో ఫార్మా కంపెనీలను నడుపుతు కాలుష్యాన్ని వెదజల్లుతున్నారా అన్నారు.త్వరలో ఉమ్మడి నల్లగొండ మెదక్ జిల్లాల వేలాది భూనిర్వాసిత రైతులతో పెద్ద ఎత్తున భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమం చేయబోతున్నామని అన్నారు.రైతు సంఘం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, దబ్బేటి రాములు గౌడ్ లు మాట్లాడుతూ భూములు ఇవ్వడానికి ఏ ఒక్క రైతు కూడా సిద్ధంగా లేదని, భూ సేకరణకు ఏ ఒక్క రైతు కూడా అంగీకారం తెలుపలేదని,2013 చట్టం ప్రకారం భూనిర్వాసితులలో 80% భూమి ఇచ్చుటకు అంగీకారం తెలపాలని, కానీ 20 శాతం రైతులు కూడా అంగీకారం తెలపని ఈ ట్రిపులర్ అల్కెన్మెంట్ అశాస్త్రీయమని, అల్కెన్మెంట్ ని 40 కిలోమీటర్లకు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చి రెడ్డి,భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మరుపాక లింగం గౌడ్,దబ్బేటి రాములు గౌడ్ ,సంద గళ్ళమల్లేష్ గౌడ్, జాల వెంకటేష్ యాదవ్, జాల శ్రీశ్కైలం యాదవ్, జాల మైసయ్య, జాల నరసింహ, జాల జంగయ్య యాదవ్, జాల భారతమ్మ, బుచ్చమ్మ పార్వతమ్మ, భార్గవి, జయమ్మ లక్ష్మమ్మ,గుండెబోయిన వేణు, గుండెబోయిన పద్మమ్మ ,పంకర్ల యాదయ్య యాదవ్, ఏసి రెడ్డి దామోదర్ రెడ్డి, బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నాగవెల్లి దశరథ గౌడ్, తోలిపురం జనార్దన్ రెడ్డి, మల్లారెడ్డి, కొప్పుల యాదిరెడ్డి,వల్లూరి భోగయ్య, మంద ప్రభాకర్ , మంద జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ఆలయాలు ముస్తాబు



**అల్వాల్, జనవరి9 (నినాదం న్యూస్) :** శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి శుభ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనమునకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయము 5:00 నుండి దర్శన భాగ్యం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోండి

- **చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేష్**



**చేవెళ్ల జనవరి 09(నినాదం న్యూస్):** వాహనదారులు పాదాచారులు విద్యార్థులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. గురువారం చేవెళ్ళ మండల పట్టణ కేంద్రంలోని శంకర్పల్లి చౌరస్తా లేబర్ అడ్డా, అనేక్స్ గ్లాస్ కంపెనీ కార్మికులలకు ట్రాఫిక్ సీఐ వెంకటేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లు, వాహన దారులకు అవగాహన కల్పించారు. రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డుపై నడవడం, పాదచారుల సిగ్నల్ వంటి వాటి గురించి వివరించారు. హెల్మెట్ ధరించడం, ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి వాటి వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏ ఎస్ ఐ చంద్ర నాయక్ ట్రాఫిక్ సిబ్బంది కార్మికులు డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి శాయశక్తుల కృషి

- **కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**



**అల్వాల్, జనవరి9 (నినాదం న్యూస్) :** గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి శ్రేయశక్తుల చేస్తున్నానని డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు.రూ. 22 లక్షల వ్యయం తో జరుగుతున్న ఆర్ సీ సీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పరిశీలించారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలు, కాలనీలను ఓ ప్రణాళికబద్ధంగా డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు.గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఐఎన్ నగర్ కాలనీలో రూ. 22 లక్షల వ్యయంతో జరుగుతున్న ఆర్ సీసీ పైప్ లైన్ పనులను కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ దివ్య జ్యోతి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, నాయకులు బైరు అనిల్ కుమార్, నర్సింగరావు, నగేష్ గౌడ్, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## టీయూఎఫ్ టీవీలోగో ఆవిష్కరణ




**అల్వాల్, జనవరి9 (నినాదం న్యూస్) :** ప్రతిక్షణం.ప్రజల కోసం అనే నినాదంతో ప్రజల ముందుకు టీయూఎఫ్ టీవీ తెలంగాణ రాష్ట్ర గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 150 డివిజన్ల ప్రజా సమస్యల పై శంఖారావం టియుఎఫ్‌టీవీ లోగో ఆవిష్కరణ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గౌరవ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ గార్ల చేతుల మీదుగా ఆవిష్కరణ ఇట్టి కార్యక్రమం సందర్భంగా టీయూఎఫ్ టీవీ యాజమాన్య ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు నేటి కార్యక్రమంలో టి యు ఎఫ్ టీవీ ప్రతినిధులు వెంగళ భాస్కర్, తాడూరి గగన్ కుమార్, జానకి రెడ్డి, గుండు దయానంద్, పట్లోల సురేందర్ రెడ్డి, జగన్ యాదవ్, కొండ స్వామి, కొండకింది సుదర్శన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మల్లారి అనిల్ కుమార్, ఆర్.కే భూపాల్, శివ్ కుమార్ నేత, నర్సింహా చారీ, నాగ్రజిన్, శ్రీధర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణి

- **ఆర్డీఓ చంద్రకళ చేతుల మీదుగా 230 మంది విద్యార్థులకు పంపిణి**
- **పదిలో 10/10 జీపీఏ సాధిస్తే విద్యార్థులకు రూ.10 వేలు నగదు అందిస్తా**
- **బీఆర్ఎస్ నాయకుడు విఘ్నేష్ గౌడ్**





**చేవెళ్ల జనవరి 09( నినాదం న్యూస్):** విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతి లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ. 10 వేల చొప్పున నగదు బహుమతి అందిస్తానని గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు విఘ్నేష్ గౌడ్ ప్రకటించారు. గురువారం చేవెళ్ల లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలోని విద్యార్థులకు బి ఆర్ ఎస్ నాయకులు విగ్నేష్ గౌడ్ తన సొంత డబ్బులతో 230 మంది విద్యార్థులకు దుప్పట్లు, డివిజన్ అధికారి (ఆర్డీవో ) చంద్రకళ తహసిల్దార్ కృష్ణయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎట్టి పరిస్థితుల్లో అబద్ధం ఆడవద్దని, గొప్ప లక్ష్యం తో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ. సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు వినయం, విధేయత, సంస్కారం, మానవతా విలువలను కూడా నేర్పించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసు కురావాల న్నారు. పదిలో 100 శాతం ఫలితాలు సాధించాలని, ఈ మేరకు టీచర్లు కృషి చేయాలని కోరారు.10/10 జీపీఏ సాదించాల అని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత

- **అందజేసిన బాచుపల్లి సీఐ, డిప్యూటీ మేయర్**





**కుత్బుల్లాపూర్, జనవరి9 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ లో ఎస్‌బీఐ లైఫ్,191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా 191 ఎన్టీఆర్ నగర్ శివాయలం గ్రౌండ్ ఎదురుగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీల కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బాచుపల్లి సీఐ ఉపేందర్ రావు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసీబీ డైరెక్టర్, ఆమనగల్లు కడ్తాల్ పీ.ఏ.సీ.ఎస్. చైర్మన్ గంప వెంకటేష్ గుప్త లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజిక స్పృహతో పాటు అర్థవంతమైన, అందమైన ముగ్గులు వేసిన మహిళలను అభినందిస్తూ పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులను అందచేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్‌బీఐ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి, స్పాన్సర్స్ కాళ్ళకూరి కాశీ విశ్వనాథ్ (డివిజనల్ మేనేజర్ ఎస్‌బీఐ కేపీహెచ్ బీ బ్రాంచ్), కదిరే మధు(సీనియర్ టెర్రిటరీ మేనేజర్), దుగ్గి ప్రదీప్ (ఎస్‌బీఐ లైఫ్ ఫైనాన్షియల్ అడ్వైజర్) 191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శోభా రాణి, కాలనీ వాసులు రాజేష్, ఉపేందర్, మల్లేష్,నర్సింహా నాయక్,శేఖర్ మోహన్, , శేఖర్, జితేందర్, దత్తు,మహేందర్, జితేందర్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యతో ఎందరో మేధావులయ్యారు

- **కలెక్టర్ సీ.నారాయణరెడ్డి**



**రంగారెడ్డి, జనవరి 9 (నినాదం) :** ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో చదివిన వారు ఎందరో మేధావులు అయ్యారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీం పట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, కోహెడ గ్రామంలోని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి విద్యార్థులకు దుప్పట్లు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజనల్ సిబ్బంది షెడ్యూల్ కులాల వసతి గృహ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీకి ఆర్థికంగా తోడ్పాటు అందించినందుకు జిల్లా కలెక్టర్ ముందుగా వారిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ వసతి గృహాలలో చదివిన ఎందరో మేధావులు, రాజకీయ వేత్తలు, అధికారులు ఉన్నత స్థాయిలకు ఎదిగారని గుర్తు చేశారు.విద్యార్థులు వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదవడం మనకు వచ్చిన మంచి అవకాశం అని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు సరైన లక్ష్యం చేరుకునేందుకు అందుకు అనుగుణంగా కార్యచరణ ఏర్పాటు చేసుకొని చదువుకోవాలన్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఎదగాలన్న మొదటిగా కావలసింది చదువు, నిబద్ధత ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారి వారి లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువుతున్న ప్రతి విద్యార్థి కష్టపడాలని అదే విధంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 10కి పది శాతం గ్రేడ్ పాయింట్లు సాధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ కు ధీటుగా ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న డైట్ చార్జెస్ మార్పులపై మాట్లాడుతూ వారికి అందుతున్న డైట్ మెనూ అడిగి తెలుసుకున్నారు. మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి, అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో సునీత రెడ్డి, మంచాలు ఎమ్మార్వో ఎం.వి ప్రసాద్ రావు, హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ డిఎల్పిఓ సాధన, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్ కుసుమల లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

- **ప్రమాణ స్వీకారోత్సవంలో కొలన్ హన్మంత్ రెడ్డి**





కుత్బుల్లాపూర్, జనవరి 9 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి మరియు డైరెక్టర్ గా శ్రీనివాస్ చారీ, రవీందర్, రాజు, వేణు గౌడ్ గార్లు నియమితులైన సందర్భంగా శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోళ్లను హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఆలయ కమిటీ నూతన కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి కమిటీ సభ్యులందరూ సమన్వయంతో ఉండి సహకరించుకోవాలని సూచించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా ఉండే విధంగా ఆలయంలో ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా ఉండే విధంగా ఆలయ పరిసరాలను వివిధ రకాల పుష్పాలంతో కూడిన మొక్కలను పెంచాలని , ఆలయములో సుగంధ భరితమైన సువాసన వెదజల్లే విధంగా చూడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మ రెడ్డి, క్రిష్ణ గౌడ్, రషీద్, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లోని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

- **కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, జనవరి9 (నినాదం న్యూస్) :** అల్వాల్ డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ఎండి అశోక్ రెడ్డి నీ కలసి వినతిపత్రం అందజేశారు. అల్వాల్ డివిజన్లోని న్యూ మెస్ కాలనీ. బండ బస్తి. కంసారీ బస్తి మురికి కాల్వలు. వాటర్ పైప్ లైన్లు పూర్తిగా చెడిపోయాయి మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తుందన్నారు వాటిని మరమ్మతులకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ ఎండిని కోరారు. మధుసూదన్. నవనీత పాల్గొన్నారు

## రంగారెడ్డి కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పామేన జ్యోతి భీమ్ భరత్ గెలుపు



**చేవెళ్ల జనవరి 9(నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శ్రీమతి జ్యోతి భీం భరత్ ఎన్నికయ్యారు అని పార్టీ జాతీయ కమిటీ ఢిల్లీ నుంచి ప్రకటన విడుదల చేసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపు పది వేల మందికి పైగా సభ్యులు పాల్గొన్న ఆన్లైన్ ఎన్నికలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా శ్రీమతి జ్యోతి భీమ్ భరత్ ఎన్నికయ్యారు. ఇప్పటివరకు జిల్లా ఉపాధ్యక్షురాలు పదవిలో ఉన్న ఆమె అనతి కాలం లోనే పార్టీ అభివృద్ధికి చేసిన కృషికి ఇది దక్కిన ఫలితం అని అభిమానులు, మహిళా కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమ నేపథ్యం నుంచి ప్రజాస్వామిక రాజకీయాల్లోకి తన సహచరుడు, చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్చార్జి పామెన భీం భరత్ తో పాటు ప్రారంభించిన తన రాజకీయ ప్రస్థానం లో ఎల్లవేళలా పార్టీ అభివృద్ధికి, ముఖ్యం గా మహిళా సాధికారత, పార్టీ కి మహిళలకు అను సంధాన కర్తగా కీలక పాత్ర పోషించి, అందరూ మన్ననలు పొందారు. ముఖ్యంగా చాలా కాలంగా నిస్తేజంగా ఉన్న జిల్లా మహిళా కాంగ్రెస్ ను పునరుద్ధరించి, పార్టీ కార్యక్రమాల లో మహిళా ప్రాధాన్యత పెంచడం లో శ్రీమతి జ్యోతి భీం భరత్ చేసిన కృషి మరువలేనిది అని ప్రజల అభిప్రాయం. ముఖ్యంగా ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న గ్రామీణ స్థాయి, మండల స్థాయి, నియోజక వర్గ స్థాయి మహిళా కాంగ్రెస్ కమిటీ లను అందరికీ ఆమోదయోగ్యంగా పునరుజ్జీవనం చేసి, పార్టీ లో మహిళలకు సముచిత స్థానాన్ని, వారికి పార్టీ కార్యక్రమాల్లో భాగ స్వామ్యాన్ని కల్పించ డం లో జ్యోతి భీం భరత్ చేసిన కృషి కి జిల్లా అధ్యక్షురాలు పదవి వన్నె తెచ్చింది అనేది జిల్లా మహిళా కార్యకర్తల ఏకాభిప్రాయం!
ఈ సందర్భంగా తనను బల పరచి , తనకి విజయం చేకూర్చిన జిల్లా లోని ప్రతి మహిళా కార్యకర్త కు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అదే క్రమం లో తనను వెన్నంటి నడిపించి, ప్రోత్సహించిన సహచరుడు భీం భరత్ కు, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ జాతీయ నాయకులు సోనియా, ప్రియాంక గాంధీ ల నాయకత్వం లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దీవెనలతో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రతి మహిళా కార్యకర్త కూ అందుబాటులో ఉంటానని, ఓ ప్రకటనలో తెలిపారు.

## చైనా మాంజాను వాడితే కఠిన చర్యలు

- **వంగర ఎస్సై దివ్య**



**భీమదేవరపల్లి జనవరి 9 (నినాదం న్యూస్):** ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను గాలిపటాలు ఎగిరేసేందుకు వాడిన, అమ్మిన, కఠిన చర్యలు తప్పవని వంగర ఎస్సై దివ్య అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ని గ్రామాలలో నిషేధిత చైనా మంజను వాడకూడదని, ఈ మంజను వాడితే పక్షులకు వాహనాలకు రోడ్ల పైన వెళ్లే వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు ప్రకటనలో తెలిపారు.

## సభాపతి రాజకీయ విమర్శలు సరికావు

- **అభివృద్ధిపై తప్పుడు ఆరోపణలా?**
- **బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్**



**చేవెళ్ల జనవరి 09 (నినాదం న్యూస్):** రాజ్యాంగబద్ధమైన ఉన్నతమైన సభపతి స్పీకర్ గడ్డం ప్రసాద్‌ఉం కుమారు బహిరంగంగా రాజకీయ విమర్శలు చేయడం సరికాదని బిఆరెస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దల ప్రభాకర్ కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ అన్నారు.. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బుధవారం జరిగిన కాంగ్రెస్ మీటింగులో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధి పై తప్పుడు ఆరోపణలు చేయడం సరైనది కాదని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయలకు ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి జరిగిందని, అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లను , రెండు జిల్లాల చేసి వికారాబాద్, రంగారెడ్డి నూతన కలెక్టరేట్ భవనాలను, సెక్రటేరియట్ భవనాల కన్నా పెద్దగా బిఆర్ఎస్ ప్రభుత్వమే నిర్మించిందని,అన్నారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ నేషనల్ హైవేకు టిఆర్ఎస్ ప్రభుత్వంలోని నిదులు సాంక్షన్ అయ్యాయని అన్నారు.ఎన్జిటి లో కేసు ఉన్నందున రోడ్డు పనులు ప్రారంభించలేకపోయామని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనూలు చేసిందని, బిఆరెస్ అని ముడిమ్యాల గ్రామం నుండి వయ రావులపల్లి, మేడిపల్లి బీటీ రోడ్డు పనులకు 24 కోట్ల రూపాయలను ప్రెసిడెంట్ ఆర్డర్ ను సాంక్షన్ చేసిందని, అలాగే ప్రొద్దుటూరు టంగుటూరు ఎల్వర్తి గ్రామాల మీదుగా వెళ్లే బీటీ రోడ్లకు గాను 34 కోట్ల రూపాయల ఆర్డర్ను సాంక్షన్ చేసిందని తెలిపారు. షాబాద్ మండలంలోని తిమ్మారెడ్డి గూడ ఈసీ వాగు పైన వంతెన బిఆర్ఎస్ హయాంలోని పనులు పూర్తయ్యాయి అన్నారు. షాబాద్ అంతర్జాతీయ వేదులుగా మారిందని, చందనవెల్లి హైదరాబాద్ మాచనపల్లిలో అంతర్జాతీయ కంపెనీలను టీఆర్ఎస్ ప్రభుత్వములోనే నెలకొల్పారని, అన్నారు. కాంగ్రెస్ ఏర్పడిన సంవత్సర కాలంలో షాబాద్ నుండి రెండు కంపెనీలు వాపస్ వెళ్లిపోయారని అన్నారు. బిఆర్ఎస్ అభివృద్ధి పనులు అన్నిటిని పేర్లు మార్చి, మసి పూసి మారేడు కాయ చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని, అన్నారు. ఎలక్షన్లో ఇచ్చిన హామీలను ఎగనామం చేయడం కాంగ్రెస్ పార్టీకి కొత్తవి కాదని అన్నారు.

**కనీస వేతనల సలహా మండలి మాజీ చైర్మన్ మాట్లాడుతూ..**

టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ వ్యవహరించాలని, ప్రతిపక్ష నాయకుల పైన ఏనాడూ విమర్శలు చేయలేదని, శాసనసభ పతి గడ్డం ప్రసాద్ కుమార్, రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉండి అభివృద్ధిపై తప్పుడు ఆరోపణలు చేయడం సవాబు కాదని అన్నారు. ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం మాని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే సమాచార కాలం దాటిన గ్రామాలలో సర్పంచులకు బిల్లులు రాలేక అవస్థలు పడుతున్నారని,అన్నారు. ఈ కార్యక్రమంలో, టిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, విగ్నేష్ గౌడ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింలు, మాజీ సర్పంచులు నరహరి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని, మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, తోట శేఖర్, ఎల్లన్న, మాణిక్య రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఓ ప్లాంట్ మరమ్మతులకు

# పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



**జమ్మికుంట, జనవరి 9 (నినాదం న్యూస్):** హుజురాబాద్ మండల కేంద్రం లో గల ప్రభుత్వ జూనియర్ కళా శాలలో విద్యను అభ్యసిం చిన 1986 -88 బ్యాచ్ కు సంభం దించిన ఎంపీసీ బైపీసీ విధ్యార్థులు కలిసి మైత్రి వెల్ఫేర్ అసోసియే షన్‌గా ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల అట్టి బ్యాచ్‌కు సంభం దించిన వేల్పుల రత్నం కళాశా లను సందర్శించారు, ఈ క్రమంలో కళాశాలలో శితిలావస్థ లో ఉన్న ఆర్ ఓ వాటర్ ను గమనించి,వారియొక్క అధ్యక్షులతో చర్చించి అట్టి ఆర్ ఓ ప్లాంట్ పునరుద్దరణ కు గాను కాలసిన మొత్తాన్ని మిగతా సభ్యులతో కలిసి గురువారం రోజున కళాశాలకు వచ్చి 25000/- లను చెక్కు రూపేణా కళాశాల ప్రిన్సిపాల్ వి.అంజనేయరావు కి అందజేశారు. ఈ నేపథ్యంలో ప్రిన్సిపాల్ వి అంజనేయరావు మాట్లాడుతూ మీ ఆర్థిక సహాయం వల్ల కళాశాల విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందజేసినవారు గా, ముందు తరాలకు ఆదర్శవంతంగా ఉంటారు అని,కొనియాడి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమం లో మైత్రి వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.సురేందర్ రెడ్డి,కార్యదర్శి జి.రవీందర్, బండ.శ్రీనివాస్, గోస్కుల. శ్రీనివాస్,వేల్పుల.రత్నం,మిగతా సభ్యులు పాల్గొన్నారు.వీరందరికీ కళాశాల అధ్యాపక సెక్రటరీ జి.తులసిదాస్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

## డ్రైనేజీ నిర్మాణంతో 26వ వార్డు ప్రజల్లో వెల్లి విరిసిన సంతోషం

- వార్డు ప్రజల అభివృద్ధి సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం
- డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన కౌన్సిలర్ దిడ్డి రాము



**జమ్మికుంట, జనవరి 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 26వ వార్డులో డ్రైనేజీ లేక గత కొన్ని సంవత్సరాలుగా కాలనీవా సులు ఇబ్బందులు పడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. కాలనీవాసుల సమస్యలను అర్థం చేసుకున్న వార్డు కౌన్సిలర్ దిడ్డి రాము 14 వ ఫైనాన్స్ నిధుల నుండి నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో గణేష్ నగర్ ఏరియాలో డ్రైనేజీ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, కాలనీవాసుల సమస్యలు పరిష్కరించడమే తన లక్ష్యమని నిధుల సమస్యల వల్ల ఎన్ని రోజులు డ్రైనేజీ నిర్మాణానికి ఇబ్బంది పడాల్సి వచ్చిందని ఇప్పుడు 14వ ఫైనాన్స్ నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 26వ వార్డులో ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని వార్డు ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు దక్కేనా.?


- బిజెపి మండలాధ్యక్షుడి పోటీలో దొంతరవేన రమేష్ యాదవ్
- అధిష్టానం అవకాశమిస్తే పార్టీకి మరింత సేవ చేస్తా
- బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్



**జమ్మికుంట, జనవరి 9 (నినాదం న్యూస్) :** జమ్మికుంట బిజెపి మండల అధ్యక్షుడి బరిలో ఆశావ హులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. అధిష్టానం చూపు మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ తో పాటు బీసీ నేత దొంతర వేన రమేష్ యాదవ్ వైపు ఉన్నట్లు సమాచారం. జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన రమేష్ యాదవ్ రెండుసార్లు గ్రామ ఉప సర్పంచి గా పనిచేసే వ్యక్తిగతంగా ప్రజలతో సత్సంబంధాలు కలిగి ప్రజాసేవలో ముందుకు కొనసాగుతున్నారు. అంతేకా కుండా గత ఉప ఎన్నిక సమయంలో ఈటల రాజేందర్ గెలుపు కొరకు రమేష్ యాదవ్ అహర్నిశలు కష్టపడి ఈటల గెలుపులో తన వంతు పాత్ర పోషించారు. ఆ సమయంలో అప్పటి టిఆర్ఎస్ అధిష్టానం ఎన్ని రకాలుగా ప్రలోభ పెట్టిన బిజెపి పార్టీపై నమ్మకంతో ఎటువైపు వెళ్ళకుండా అప్పటినుండి ఇప్పటివరకు పార్టీని నమ్ముకొని పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తూ అధిష్టానం దృష్టిలో ఒక మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా పని చేస్తూనే ఉన్న రమేష్ యాదవ్ ప్రస్తుతం జమ్మికుంట మండల అధ్యక్ష పదవి ఖాళీగా ఉండడంతో ఆ అవకాశం తనకు కల్పించాలని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. బీసీ సామాజిక వర్గానికి అవకాశం కల్పిస్తానని గతంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించిన విషయన్ని ఆయన గుర్తు చేశారు. బిజెపి అధిష్టానం తనకు అవకాశం కల్పిస్తే పార్టీ ఆదేశాల ప్రకారం క్రమశిక్షణ గల కార్యకర్తల నడుచుకుంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. పార్టీలో జెండా మోసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని బిజెపిలో రాజకీయాలకు అతీతంగా కష్టపడ్డ వారికి గుర్తింపు లభిస్తుందని ఆ నమ్మకం తనకు ఉందని కచ్చితంగా అధిష్టానం నాకు అవకాశం కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అందరిని కలుపుకొని పోయి పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి పని చేస్తానని భారతీయ జనతా పార్టీలో పైరవీలకు తావు ఉండదని కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటదని ఆ నమ్మకం తనకు ఉందని ఆయన అన్నారు. కేంద్రమంత్రి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బండి సంజయ్ తనకు అవకాశం కల్పించాలని ఆయన వారిని కోరారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు తోపాటు మిగతా నాయకులు కూడా తనకు మద్దతు తెలిపి తనకు మండలాధ్యక్ష పదవి వచ్చేలా సహకరిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దాదాపు 5 సంవత్సరాలుగా బిజెపి పార్టీలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నానని ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీని నమ్ముకుని ఉన్నానని తనకు ఒక అవకాశం కల్పించాలని ఆయన కోరుకున్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తా

### -పట్టభద్రులు ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, జనవరి 9(నినాదం న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా సుల్తానాబాద్ ఓదెల మండలాలలోని వివిధ పాఠశాలలా యాజమాన్యాలను పట్టబద్రులను కలసి మద్దతు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనములుకై కృషి చేస్తానని అన్నారు.పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు.జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తానన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజా సమస్యల కొరకు ప్రజాసేవకై పని చేస్తున్నానని అన్నారు.పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అన్నారు.ఓదెలలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఓదెలలో వర్క్ చేసి సుల్తానాబాద్ ఎంఈఓ గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న ఆరేపల్లి రాజయ్య కి ఓదెల ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎర్ర రమేష్ కి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఉద్యోగ, నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలుస్తా

- ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డును మంజూరికి కృషి
- కామారెడ్డి ప్రైవేట్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 9(నినాదం న్యూస్ ):** ఉద్యోగ నిరుద్యోగపట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అల్ఫోర్స్ వి నరేందర్ రెడ్డివెల్లడించారు.. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ప్రైవేట్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం పాల్గొని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిభారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 300 మంది పట్టభద్రులకు వివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా నేను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశాను. ఎంతో మంది పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాను. వారి బాధలు విన్నాను. వారి సమస్యలు అర్థం చేసుకునాన్నను. వారికి అండగా నిలిచాను. వారి సమస్యల పరిష్కారం కోసం ఒక విద్యా సంస్థల యజమానిగా కృషి చేశానని వెల్లడించారు.తాను గత 4నెలల నుండి ఏమ్మెల్సీ సెగ్మెంట్ పరిధిలో ఉన్నా 42 అసెంబ్లీ నియోజక వర్గాలు పర్యటించడం జరిగిందని . ఈ క్రమంలో వేలాదిమంది విద్యావంతులను, నిరుద్యోగ యువతను, వివిధ రంగాలలో పనిచేస్తున్నా ప్రైవెట్ ప్రభుత్వ ఉద్యోగులను కలవడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా అనేక సమస్యలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. విద్యావంతుడైన తనను ఆశీర్వదించాలని ఏమ్మెల్సీ గా పోటీచేయడానికి మీ ముందుకు వస్తున్నానని ఎందుకంటే గత 34 సం।।ల నుండి మీ అందరిలో ఒక్కడిగా ఉంటూ మీ అందరి ఆశీర్వాదంతో ప్రతి కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించాలని కోరుతున్నాను. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేసినట్టుస్పష్టం చేశారు .చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిజామాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నెలరోజుల పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పించడం జరిగిందని వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ పట్టబద్రులకు ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పేర్కొన్నారు..యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని అ అన్నారు.ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వం నుండి రావలసిన నిధుల బకాయిలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల యొక్క డి.ఏల మంజూరికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

## బిఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులు హేయమైన చర్య




**జమ్మికుంట, జనవరి 9 (నినాదం న్యూస్) :** టిఆర్ఎస్ నేతలకు కార్యకర్తలకు ఉద్యమాలు కొత్త కాదని న్యాయం కోసం పోరాటం చేయడం టీఆర్ఎస్ నాయకులకు ఉన్న అలవాటు అని టిఆర్ఎస్ నేత మొలుగు దిలీప్ అన్నారు. గురువారం జమ్మికుంట పోలీసులు జమ్మికుంట లోని పలువురు టీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నేత దిలీప్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అనవసరమైన విషయాల పై ప్రత్యేక దృష్టి సారించి సాధించేది ఏమీ లేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని గాలికి వదిలేసి కేవలం కేటీఆర్ పై అనవసరమైన కేసులు ఎలా పెట్టాలి ఎలా జైలుకు పంపాలి అనే ఆలోచనతో ముందుకు సాగుతున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. టిఆర్ఎస్ నాయకులకు రాజకీయాలు కొత్త కాదని పోరాటాలు కొత్త కాదని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లిన ఘనత టీఆర్ఎస్ నాయకులదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అక్రమంగా కేసులు పెడితే భయపడేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో విశ్వాసం పోతుందని రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేది మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రజల పక్షాన అసెంబ్లీలో అధికార పార్టీని తన ప్రశ్నల వర్షంతో మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించడాన్ని తట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను జైలుకు పంపాలని ఒక ఉద్దేశంతో ఎలాంటి ఆధారాలు లేని కేసును బనాయించి జైలుకు పంపాలని చూస్తే రాష్ట్ర ప్రజలు ఊరుకోరని చివరకు న్యాయమే గెలుస్తుందని ఆయన అన్నారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ను హౌస్ అరెస్ట్ చేయగా మరి కొంతమందిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. పోలీసులు తీసుకువచ్చిన వారిలో కౌన్సిలర్ పాతకాల రమేష్ మాచనపల్లి మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ ఉన్నారు.

### పారమితలో 'పిల్లలకి

## సమతుల్య ఆహారం' పై తల్లులకు శిక్షణ



**కరీంనగర్, జనవరి 9(నినాదం న్యూస్ ):** పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో 'పిల్లలకి సమతుల్య ఆహారం' పై తల్లులకు శిక్షణ స్థానిక మంకమ్మతోట లోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాల పిఎల్జి లో 3 రోజులుగా పోషణ, దాని యొక్క ప్రాముఖ్యత గురించి దేవేందర్ డైటీషియన్ చే శిభిరాన్ని నిర్వహించింది.ఈ శిబిరంలో మన పిల్లలకు ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లు, దాని ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించడం మరియు పోషకమైన ఆహారాన్ని ప్రోత్సహించడంలో ఆచరణాత్మక చిట్కాలను అందించడం పై దృష్టి పెట్టామని ప్రధానోపాధ్యాయులు కవిత తెలిపారు.పిల్లలో సరైన పెరుగుదల మరియు వారి అభివృద్ధికి సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతను శాస్త్రీయ పద్ధతిలో తెల్పడం జరిగింది.పిల్లల ఆహారంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని పరిచయం చేయడానికి ఆచరణాత్మక చిట్కాలు. పిక్కీ సెలెక్టెడ్ ఫుడ్ ఈటింగ్ మరియు ఫుడ్ అలర్జీలు, హెల్తీ స్నాక్ ఐడియాలు మీల్ ప్లానింగ్ సూచనలు వంటి పిల్లలలో సాధారణ పోషకాహార సవాలును నిర్వహించడానికి వ్యూహాలు. ఎటువంటి పౌష్టికాహారం పిల్లల శరీరం మనస్సు అభివృద్ధిని మెరుగుపరుస్తుంది అన్న దాని విషయంలో విశ్లేషణాత్మకంగా చర్చ జరింగింది. ఈ శిబిరంలో పాల్గొన్న తల్లిదండ్రులు శిబిరం గురించి మాట్లాడుతూ, శిబిరంలో తెలిపిన సమాచారం పిల్లలలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించడానికి తల్లిదండ్రులు అనేక విలువైన చిట్కాలను నేర్చుకున్నామని తెలియజేస్తూ పారమిత విద్యాసంస్థకు ధన్యవాదాలు తెలియజేసారు.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, విద్యలో సమతుల్యమైన ఆహారం అనేది ఒక భాగమని. పిల్లల ఆహారపు అలవాట్లు వారియొక్క శారీరక ఆరోగ్యం మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు కవిత, సమన్వయకర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్థానిక సమరంలో సత్తా చాటుతాం

- ప్రభుత్వ పథకాలతోనే గెలుపు మార్గం సుగమం
- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, జనవరి 9(నినాదం న్యూస్ ):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్థానిక సమరంలో కాంగ్రెస్ విజయం ఖాయమని,ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తాను ప్రాతినిథ్యం వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు విజయవంతమయ్యాయని, పార్టీశ్రేణులంతా సమావేశాలకు ఉత్సాహంగా తరలి వచ్చారని, వారిలో సమరోత్సాహం కనిపించిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లాలని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య గల తేడాలను ప్రజలకు విడమరచి చెప్పాలని,అలాగే స్థానిక సమరానికి సమాయత్తం కావాలని,ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పని చేయాలని పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేసినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తామని, పంచాయతీలపై పార్టీ పతాకాలు ఎగురవేస్తామని కార్యకర్తలు ధీమాగా చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల అన్ని వర్గాలు ప్రజలు లబ్ధిపొందుతున్నారని, ప్రభుత్వ పథకాలతోనే గెలుపు మార్గం సుగమవుతుందని ఆయన ధీమావ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మానకొండూర్ నియోజకవర్గంలో 330 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోందని, కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ముఖ్యంగా రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూడగలుగుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలుచేసి ప్రజలందరికీ అండగా నిలుస్తున్నామన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే సార్... ట్రై సైకిల్ ఇప్పించండి



**సుల్తానాబాద్, జనవరి 08 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం కనుకుల ప్రాథమిక వ్యవ సాయ సంఘం ఆధ్వర్యంలో సొసైటీ విస్తరణ కా ర్యాలయం భవనం తో పాటు పలు అభివృద్ధి కా ర్యక్రమాలు ప్రారంభించిన, అనంతరం తిరుగు ప్ర యాణంలో సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రా మానికి చెందిన వడ్డేపల్లి మల్లేశం అను వికలాం గుడు ఎమ్మెల్యే సార్ ట్రై సైకిల్ ఇప్పించండి సా ర్... అని అడగగా.. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే ట్రై సైకిల్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

## వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### -విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ముగ్గుల పోటీలు

### -గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**జమ్మికుంట, జనవరి 9 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు స్వామి శెట్టి అఖిలాండం ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం భోగిమంటలు ఏర్పాటు చేసి సంక్రాంతి సంబరాలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తెలంగాణ సాంప్రదాయాలకు సంస్కృతికి అద్దం పట్టేలా సంక్రాంతి పండుగను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని వారు తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ముందస్తు వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఇక్కడ నిర్వహించిన ముగ్గుల పోటీలలో అందమైన రంగవల్లులు వేసిన విద్యార్థులను గుర్తించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో విశిష్ట సేవలు అందిస్తామని సమాజ సేవలో వాసవి వనిత క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అఖిలాండం ప్రధాన కార్యదర్శి నూక సంధ్య కోశాధికారి దోమ కుంట్ల జ్యోతి పూర్వ అధ్యక్షురాలు మద్ది లావణ్య తోపాటు మాతృమండలి సభ్యులు మొక్కజయంతి చిదురాల జ్యోతి గుడిపాటి పద్మ పాఠశాల ప్రధానాచార్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హయ్యర్ డిప్లొమా ఇన్ కోపరేటివ్ మేనేజ్మెంట్ కోర్స్



**కరీంనగర్, జనవరి 9(నినాదం న్యూస్ )** కరీంనగర్:తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా హయ్యర్ డిప్లొమా ఇన్ కోపరేటివ్ మేనేజ్మెంట్ కార్యక్రమానికి ఎన్సీసీటీ ఆమోదంతో భారత ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఐసిఎం ద్వారా తెలంగాణ రాష్ట్రము లో ప్రవేశపెట్టిన సందర్భంగా ఈ తొమ్మిది నెలల హైయర్ డిప్లమాను కోపరేటివ్ మేనేజ్మెంట్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రార్ అఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ ఉదయ్ కుమార్ ఐఏఎస్ ప్రారంభ తరగతిలోకి దీప ప్రజ్వలన చేసి గురువారం శుభారంభం చేసినారు.రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ వారి ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల సంఘ సిబ్బందిలో అవగాహన,నైపుణ్యత పెరిగి సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడతాయని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.మొదటిసారిగా తెలుగు తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఐసిఎం డైరెక్టర్ డాక్టర్ గణేషన్ని ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ ని అభినందించారు.ఈ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ,9నెలలు వ్యవది కలిగిన ఈ కార్యక్రమం రెండు సెమిస్టర్స్ లో పూర్తి చేయడం జరుగుతుందని,ఈ రెండు సెమిస్టర్స్ లో 14సబ్జెక్ట్స్ మీద హాజరు అవుతున్న అభ్యర్థులకి తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి సెమిస్టర్ లోనూ ఎగ్జామినేషను నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న అభ్యర్థులు ప్రత్యేక అంశం పై ప్రాజెక్ట్ రిపోర్టుని,ఫీల్డ్ అబ్జర్వేషన్ రిపోర్టును కూడా తయారు చేయవలసి ఉంటుందని డాక్టర్ శ్రీనివాస్ తెలియజేసినారు.

## రైస్ వాటర్ హెయిర్ ప్యాక్.. రైస్ వాటర్ హెయిర్ ప్యాక్..

**కావాల్సిన పదార్థాలు..**
ఓ కప్పు బియ్యం, ఓ కప్పు నీరు. ముందుగా రెండు మూడు సార్లు కడగాలి. తర్వాత నీరు పోసి నానబెట్టాలి. దీనిని ఓ గంట తర్వాత వడబోయాలి. ఈ నీటిని ఫ్రిజ్‌లో 12 నుంచి 24 గంటల పాటు పెట్టాలి. ఈ నీటితో వారానికి రెండు సార్లు హెడ్ మసాజ్ చేయండి. 20 నిమిషాల తర్వాత క్లీన్ చేయండి.





### బియ్యం నీటిలో..
బియ్యంలో అమైనోయాసిడ్స్ ఉంటాయి. ఇవి జుట్టు పెరుగుదలకి హెల్ప్ చేస్తాయి. ఇందులో విటమిన్ సి, బి, ఈలు జుట్టుని బలంగా చేసి తెగిపోవడాన్ని తగ్గిస్తాయి.

### టీట్రీ హెయిర్ ప్యాక్.. టీట్రీ హెయిర్ ప్యాక్..
**కావాల్సిన పదార్థాలు...**2, 3 చుక్కల టీట్రీ ఎసెన్షియల్ ఆయిల్ 2, 3 టేబుల్ స్పూన్ల కొబ్బరినూనె **ఎలా వాడాలి...** టీట్రీ ఆయిల్, కొబ్బరినూనెని చక్కగా కలిపి ఆ రెండింటిని తలకి అప్లై చేసి మసాజ్ చేయాలి. ఓ గంట తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే రిజల్ట్ ఉంటుంది.





# హెయిర్ ప్యాక్...

**కొబ్బరినూనెలో ఈ నూనెలు కలిపి రాస్తే జుట్టు పొడుగ్గా, ఒత్తుగా పెరుగుతుంది..**

జుట్టు రాలడానికి చాలా కారణాలు ఉన్నాయి. వాటన్నింటిని ఒక్కొక్కటిగా సరిచేయాలి. మంచి లైఫ్‌స్టైల్ పాటించడం, పోషకాహారం తీసుకోవడం, ఒత్తిడి తగ్గించుకోవడం ఇలాంటివి ఫాలో అయితే జుట్టు రాలడం తగ్గుతుంది. దీంతో పాటు అప్పుడప్పుడు ఇంట్లోనే హెయిర్ ప్యాక్స్ ప్రిపేర్ చేసి రాసుకోవచ్చు. అవేంటో తెలుసుకోండి.

## అవని

మన పూర్వికుల ఆరోగ్య రహస్యం ఆముదం అనే సంగతి ఈ జనరేషన్ కు తెలియదు. మన దేశంలో క్రీస్తు పూర్వం సుమారు 2000 సంవత్సరం నుంచి ఆముదం వాడుకలో ఉందంటే ఆశ్చర్యపోతారు. ఆముదం గింజల నుంచి ఆముదం నూనెను తయారు చేస్తారు. ఆముదం నూనె జుట్టు లోతుల్ని బలోపేతం చేస్తుంది. జుట్టు పెరుగుదలను ప్రోత్స హించడం మరియు పొడి స్కాల్ప్‌ను హైడ్రేట్ చేయడం వంటి అనేక ప్రయోజ నాలను అందిస్తుంది. అయితే నూనె జుట్టును పెంచలేనప్పటికీ, తలపై ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంచుతుంది. ఆముదం యొక్క యాంటీఆక్సిడెంట్లు సహజ కెరాటిన్‌ను బలోపేతం చేయడానికి సహాయ పడతాయి, జుట్టును బలంగా మరియు మృదువుగా చేస్తుంది. ఇందులోని విటమిన్ E కంటెంట్ విరిగిన చివరలను పునరుద్ధరిస్తుంది.


**టీట్రీ ఆయిల్..** టీట్రీ ఆయిల్‌లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి జుట్టు పెరుగుదలకి హెల్ప్ చేస్తాయి. అయితే, మరీ ఎక్కువ టీట్రీ ఆయిల్ వేయకూడదు. 2, 3 చుక్కలు అయితే సరిపోతుంది.



### ఆముదం..
**కావాల్సిన పదార్థాలు**
**1 టేబుల్ స్పూన్ ఆముదం 3 టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్..** తయారీ విధానం.. రెండు నూనెలని బాగా కలపాలి. తర్వాత ఆ నూనెతో జుట్టుని మసాజ్ చేయాలి. కుదుళ్ళకి మసాజ్ చేయాలి. గంట తర్వాత తలస్నానం చేయండి.



**ఆముదంలోని గుణాలు...**
ఆముదంలో జుట్టుని పెంచే అద్భుత గుణాలు ఉంటాయి. దీనిని వాడడం వల్ల జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరుగుతుంది. కుదుళ్ళు బలంగా మారతాయి. తలపై



రక్తప్రసరణ సరిగా జరుగుతుంది. దీని వల్ల డాండ్రఫ్ కూడా తగ్గి జుట్టు పెరుగుతుంది.

**గమనిక:–**
నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

## హనీతో హార్ట్ ఎటాక్‌కు చెక్.. తాజా అధ్యయనంలో స్పష్టం..

పదార్థం ఏదైనా తీయగా ఉందంటే అందులోని చక్కెరలే కారణం. కొన్ని రకాల పండ్లు, కూరగాయలు సహా వివిధ రకాల పదార్థాల్లో చక్కెరలు గ్లూకోజ్, మాల్టోజ్, సుక్రోజ్, ఫ్రక్టోజ్ రూపంలో నిలువ ఉంటాయి. అలాగే తేనెలో కూడా తీపిని ఇచ్చే చక్కెర పదార్థం ఉంటుంది. ఆ చక్కెర రకాన్ని ట్రెహలోజ్ అంటారు. ఈ ట్రెహలోజ్ గుండె వ్యాధులను నివారించడానికి తోడ్పడుతుందని ఓ అధ్యయనంలో తేలింది. అధ్యయనకారులు కొన్ని ఎలుకల శరీరాల్లోకి ట్రెహలోజ్‌ను ఇంజెక్ట్ చేసి పరిశోధించారు. ఆ పరిశోధనా ఫలితాలు ట్రెహలోజ్ గుండెపోటు నివారణను సుసాధ్యం చేస్తుందనే అభిప్రాయం కలుగజేశాయట. తేనెలోని ట్రెహలోజ్‌ను ఇంజెక్ట్ చేసిన ఎలుకల రక్తనాళాల్లో ప్లాక్ (ఒక రకమైన పాచి) చేరలేదట. పైగా గతంలో చేరిన ప్లాక్‌లో దాదాపు 30 శాతం వరకు తగ్గుదల కనిపించిందట. అయితే ట్రెహలోజ్‌ను నేరుగా నోటి ద్వారా పంపిన ఎలుకల్లో, ఇతర రకాల చక్కెరలను ఇంజెక్ట్ చేసిన ఎలుకల్లో మాత్రం ప్లాక్ తగ్గుదల కనిపించలేదట. రక్తనాళాల్లోని ప్లాక్‌ను శుభ్రం చేసే పనిని మ్యాక్రోఫేజ్ అనే ఒక రకం ఇమ్యూన్ కణాలు చేస్తుంటాయి. మ్యాక్రోఫేజ్ కణాలను పుట్టించడానికి అవసరమైన టీఎఫ్ఈబీ అనే ఒక రకమైన ప్రొటీన్ ఉత్పాదనకు ట్రెహలోజ్ దోహదపడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గుండెపోటు ముప్పును నివారించగల ట్రెహలోజ్





సాయంతో రక్తనాళాల్లోని పాచిని తొలగించి, తద్వారా గుండెపోటును నివారించే అవకాశాలపై శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. చక్కెరకు బదులు తేనె వాడటం ద్వారా గుండెపోటు ముప్పును నివారించవచ్చా అనే విషయాన్ని నిర్ధారించేందుకు వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలు చేస్తున్నారు.



## ఓట్స్‌తో ఇలా టేస్టీ స్నాక్స్

**కావలసిన పదార్థాలు**
**ఆలుగడ్డలు:** రెండు, చీజ్ తురుము: రెండు టేబుల్ స్పూన్లు, మసాలా ఓట్స్: అర కప్పు, మైదా: రెండు టేబుల్ స్పూన్లు, కార్న్‌ఫ్లోర్: పావుకప్పు, మిరియాల పొడి: అర టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.
**తయారీ విధానం....** ముందుగా ఆలుగడ్డల్ని ఉడకబెట్టి మెత్తగా మెదపాలి. ఓట్స్‌ను మిక్సీ జార్‌లో వేసి బరకగా గ్రైండ్ చేయాలి. ఒక గిన్నెలో మైదా వేసి కొద్దిగా నీళ్లుపోసి జారుగా కలపాలి. మరో గిన్నెలో ఆలూ ముద్ద, కారం, మిరియాల పొడి, ఉప్పు వేసి కలిపి.. తగినంత కార్న్‌ఫ్లోర్, చీజ్ వేసి ముద్దగా చేసుకుని అరగంటపాటు మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో పెట్టాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడి చేయాలి. మిశ్రమాన్ని చిన్నచిన్న ఉండలు చేసుకుని మైదా పిండిలో ముంచి, ఓట్స్‌లో దొర్లించాలి. ఆ ఉండలను కాగిన నూనెలో వేసి దోరగా కాల్చుకుంటే నోరూరించే ఓట్స్ చీజ్ బాల్స్ సిద్ధం.

## నినాదం మార్కెట్
NINADAM
MARKET

## బిగ్ సి లో సంక్రాంతి ఆఫర్లు




**హైదరాబాద్, (నినాదం న్యూస్):**ప్రముఖ మొబైల్ రిటైల్ దిగ్గజం బిగ్''సి'.. సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకొని ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి సందర్భంగా ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10 వేల వరకు మొబైల్ ప్రొటెక్షన్‌తో పాటు రూ.5,999 విలువైన స్మార్ట్‌వాచ్, రూ.1,799 విలువైన ఎయిర్‌బడ్స్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇటీవల మార్కెట్లోకి వచ్చిన ఒప్పో రెనో 13 మొబైల్ కొనుగోళ్లపై రూ.7,990 విలువ కలిగిన స్విస్ మిలిటరీ స్పీకర్‌తోపాటు ఏడాదిపాటు మొబైల్ ప్రొటెక్షన్, రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌ను కూడా అందిస్తున్నట్లు చెప్పారు.

- **స్మార్ట్‌ఫోన్ కొనుగోలుపై రూ.15 వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్**
- **బ్రాండెడ్ యాక్సెసరీస్‌పై 51 శాతం డిస్కౌంట్**
- **వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండానే మొబైల్ కొనుగోలు అవకాశం**
- **ఐఫోన్ మొబైల్‌పై రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్**
- **వివో-ఒప్పో మొబైళ్ల కొనుగోలుపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్**
- **వన్‌ప్లస్, రియల్‌మీ మొబైళ్లపై రూ.3 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్**
- **ఎంఐ మొబైళ్లపై రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్**
- **ఏటీఎం కార్డుపై ఎలాంటి వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండా మొబైళ్లు, స్మార్ట్‌టీవీ, ల్యాప్‌టాప్, ఏసీలను కొనుగోలు చేయవచ్చును.**

## నష్టాల్లోనే దేశీయ స్టాక్ మార్కెట్లు..

### 528 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో మిశ్రమ ఫలితాలతో పాటు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, కార్పొరేట్ కంపెనీలు త్రైమాసిక ఫలితాల ప్రకటనల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 78,206.21 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటిక సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 78,206.21 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 77,542.92 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. చివరకు స్వల్పంగా కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 528.28 పాయింట్లు పతనమై.. 77,620.21 వద్ద ముగిసింది. నిఫ్టీ 162.45 పాయింట్లు తగ్గి 23,526.50 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో దాదాపు 1,175



లాభపడగా.. మరో 2,610 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ, టాటా స్టీల్, కోల్ ఇండియా, బీపీసీఎల్ నష్టపోయాయి. హెచ్‌యూఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, బజాజ్ ఆటో లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్ని సూచీలు.. ఐటీ, మెటల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, పవర్, రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు తగ్గుముఖం పట్టాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.86 వద్ద ఉన్నది.

## మార్కెట్లోకి షియోమీ బడ్జెట్ 5జీ ఫోన్..



హైదరాబాద్: చైనాకు చెందిన ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియోమీ.. దేశీయ మార్కెట్లోకి చౌక ధరకలిగిన 5జీ స్మార్ట్‌ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెడ్మీ నోట్ 14 సిరీస్‌లో భాగంగా విడుదల చేసిన ఈ స్మార్ట్‌ఫోన్ రూ.9,999 ప్రారంభ ధర కాగా, గరిష్ఠంగా రూ.11,999కి లభించనున్నది. 6.88 ఇంచుల హెచ్‌డీ-డాట్ డ్రాప్ డిస్‌ప్లేతో తయారైన ఈ స్మార్ట్‌ఫోన్ స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 2 5జీ ప్రాసెసర్, 12 జీబీ ర్యామ్, 50 మెగాపిక్సెల్ ఏఐ డ్యూయల్ కెమెరా సిస్టమ్, 5160 మెగావాట్ల బ్యాటరీ, 128 జీబీ మెమొరీని 1 టీబీకి పెంచుకునే విధంగా తయారు చేసింది.

## వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్..

### త్వరలోనే మరో మూడు ఫీచర్లు అందుబాటులోకి..!

మెటా యాజమాన్యంలో వాట్సాప్‌కు ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున యూజర్లు ఉన్నారు. ఈ క్రమంలో ఎప్పటికప్పుడు యూజర్లను ఆకట్టుకునేం దుకు కంపెనీ కొత్త కొత్త ఫీచర్లను పరిచయం చేస్తూ వస్తున్నది. గతేడాది ఏఐ సాంకేతికను జోడించి వాట్సాప్ రూపురేఖలనే మార్చేసింది. తాజాగా నూతన సంవత్సరంలో మరో మూడు ఫీచర్స్‌ను యూజర్లకు అందుబాటు లోకి తీసుకురాబోతు న్నది. మెటా ఏఐ ఫీచర్స్‌ను వాట్సాప్ సిద్ధం చేస్తున్నది. దీంతో వినియోగదారులకు మరింత సౌకర్యవంతంగా ఉండనున్నది.

**వాట్సాప్‌లో రాబోయే ఫీచర్లు ఇవే..** మెటా ఏఐ షార్ట్‌కట్ : మెటా ఏఐ చాట్‌బాట్‌లో ఇన్‌స్టంట్ యాక్సెస్ కోసం షార్ట్‌కట్ బటన్‌పై వాట్సాప్ పని చేస్తుంది. ఈ బటన్ సహాయంతో యూజర్లు మెటా ఏఐని ఉపయోగించి వారి సమస్యలను సులభంగానే పరిష్కరించుకోవచ్చు. అవసరమైన సలహాలను సైతం పొందేందుకు వీలుంటుంది. ఈ బటన్ ప్రస్తుతం చాట్‌ల ట్యాబ్‌లో అందుబాటులో ఉంటుంది. ఇది విజిబిలిటీని పెంచడంతో పాటు యూజర్లు సులభంగా యాక్సెస్ చేయొచ్చు. ప్రస్తుతం ఈ ఫీచర్ ఐఓఎస్‌లో టెస్టింగ్ దశలో ఉంది. త్వరలోనే మిగతా యూజర్లందరికీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

**మెటా ఏఐకి మెసేజ్ ఫార్వర్డింగ్ :** ప్రస్తుతం మెటా ఏఐకి మెసేజ్ ఫార్వర్డ్ చేసే ఫీచర్‌పై వాట్సాప్ పని చేస్తుంది. ఈ ఫీచర్‌లో యూజర్లు మెటా ఏఐకి ఏదైనా మీడియా లేదంటే మెసేజ్‌ను పంపుకోవచ్చు. టెక్ట్స్‌ను కాపీ పేస్ట్ చేసుకోవచ్చు. స్పామ్ మెసేజ్‌లను చెక్ చేసుకొని చేసుకొని వెరిఫై చేసుకునేందుకు ఈ ఫీచర్ వినియోగదా రులకు సహాయపడనున్నది. సరళంగా చెప్పాలంటే ఫ్యాక్ట్ చెకింగ్‌గా ఉపయోగపడను న్నది. ప్రస్తుతం ఈ ఫీచర్ ఆండ్రాయిడ్ యూజ ర్లకు అభివృద్ధి చేస్తున్నది. త్వరలోనే అందు బాటులోకి వచ్చే అవకాశం ఉంది. మెటా ఏఐ

**చాట్ మెమరీ :** మెటా వాట్సాప్‌లో ఏఐని మరింత దగ్గర చేసుందుకు చాట్ మెమొరీ ఫీచర్‌ను తీసుకువస్తున్నది. దీంతో పర్సనల్ అసిస్టెన్స్ మెరుగవనున్నది. యూజర్లు ఏఐని అడి గిన ప్రశ్నలను గుర్తుంచుకుంటుంది. యూజర్లు ఏ సమయంలో ఏం తింటారు.. అయిష్టాలు ఏమున్నాయనే అనే విషయాలను గుర్తుంచుకుం టుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని గుర్తుంచు కొని. మళ్లీ ప్రశ్నలు అడిగిన సమ యంలో డేటా సహాయంతో సమాధానం ఇస్తుంది.

## ఆదివారాలు కూడా పనిచేయండి : ఎల్ అండ్ టీ చైర్మన్

ప్రపంచ స్థాయిలో ఇతర దేశాలతో భారత్ పోటీ పడాలంటే యువతరం వారానికి 70 గంటలు పని చేయాలని ఇన్ఫోసిస్ ఫౌండర్ ఎన్ఆర్ నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలను కొందరు సమర్థించగా.. చాలా మంది వ్యతిరేకించారు. తాజాగా ఎల్ అండ్ టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ సైతం ఇదే తరహా వ్యాఖ్యలే చేశారు. అయితే, నారాయణ మూర్తి కంటే ఆయన ఓ అడుగు ముందుకేసి.. వారానికి 90 గంటలు పనిచేయాలని తన ఉద్యోగులకు సూచించారు. తన ఉద్యోగులతో ఇంటరాక్షన్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు వారానికి 90 గంటలు పనిచేయాలని సూచించారు. అవసరమైతే ఆదివారాలు కూడా వదులుకోవాలన్నారు. ఎంతసేపు అలా భార్యను చూస్తూ ఉండిపోతారు..? అంటూ ప్రశ్నించారు. ఇంట్లో తక్కువ సమయం, ఆఫీసులో ఎక్కువ సమయం ఉంటామని భార్యలతో చెప్పాలని ఉద్యోగులతో అన్నారు. 'ఆదివారాలు మీతో పనిచేయించలేకపోతున్నందుకు బాధపడుతున్నా. మీతో ఆదివారాలూ పనిచేయించగలిగితే నేను మరింత సంతోషంగా ఉంటాను. ఎందుకంటే నేను ఆదివారాలు కూడా పనిచేస్తున్నాను' అని ఉద్యోగులతో అన్నారు. సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కాగా, ప్రపంచ స్థాయిలో ఇతర దేశాలతో భారత్ పోటీ పడాలంటే యువతరం వారానికి 70 గంటలు పని చేయయాలని ఇన్ఫోసిస్ ఫౌండర్ ఎన్ఆర్ నారాయణ మూర్తి వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. 'ప్రపంచంలోకెల్లా



భారత్‌లోనే ఉత్పాదకత అతి తక్కువ. ఉత్పత్తిలో మన పని మెరుగు పర్చుకోలేకపోయినా, ప్రభుత్వంలో కొంత స్థాయి వరకూ అవినీతి తగ్గించకపోయినా.. అద్భుతమైన ప్రగతి సాధించిన దేశాలతో మనం పోటీ పడలేం' అని నారాయణ మూర్తి స్పష్టం చేశారు. 'నా యువతరానికి నేను చేసే రిక్వెస్ట్ ఒకటే.. 'ఇది నా దేశం. నా దేశం కోసం నేను వారానికి 70 గంటలు పని చేస్తాను' అని తప్పనిసరిగా ప్రతిజ్ఞ చేయాలి అని నారాయణ మూర్తి చెప్పారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### -బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు



**సుల్తానాబాద్, జనవరి 09 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపాలిటీలో భారతీయ జన తా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మున్సి పల్ అధ్యక్షుడు కూకట్ల నాగరా జు సంతోషం వ్యక్తం చేశారు.సుల్తానాబాద్ మున్సి పాలిటీ బిజెపి అధ్యక్షులుగా నా నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్ద పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అ లాగే బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు శీలారపు ప ర్వతాలు, అసెంబ్లీ ప్రభారి అర్ముల్ల పోశం, అసెంబ్లీ సభ్యత్వ ప్రముక్ పాల్సాని సంపత్ రావు, టౌన్ ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయ కులకు, సుల్తానాబాద్ బిజెపి పట్టణ బూత్ అధ్య క్షులకు, పట్టణ బిజెపి నాయకులకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ

### -ఉపాధ్యాయులు దుగ్యాల శ్రీనివాసరావు



**సుల్తానాబాద్, జనవరి 09 (నినాదం న్యూస్):** సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగ నిలుస్తుందని పాఠశాల ఉపా ధ్యాయులు దుగ్యాల శ్రీనివా సరావు అన్నారు.గురువారం సు ల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని ప్రాథ మిక పాఠశాల గొల్లవాడలో ముందస్తు సంక్రాంతి సంబరాలు,ముగ్గుల పోటీలు వైభవంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల జనగా మ వాణి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అరుణ, అంగన్వాడి టీచర్ దేవరాజ్ స్వర్ణలత, పిల్లలత ల్లులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.

## నియోజకవర్గ ప్రజల పై అయ్యప్ప ఆశీస్సులు ఎప్పుడు ఉండాలి...!!

- రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్
- ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ అర్చకులు



**గోదావరిఖని జనవరి 09 (నినాదం న్యూస్):** రామగుండం నియోజకవర్గంలో ని గోదావరిఖని కోదండ రామాలయం లో, అదేవిధంగా అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా ఆలయంలో ఉన్నటువంటి భక్తులను ఆప్యాయంగా పలకరించుకుంటు , వారి గురించి తెలిసుకుంటు, ప్రజలందరికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతు రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి తగినంత పెట్టుబడులు ప్రభుత్వ పెద్దల సహకారాన్ని అందిపుచ్చుకుని రామగుండం నియోజకవర్గంను అభివృద్ధి చేసేలా ఆ భగవంతుని ఆశీర్వాదాలు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సీనియర్ నాయకుకు, అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్, మార్కెట్ చైర్మన్




**&సుల్తానాబాద్,జనవరి 09 (నినాదం న్యూస్):** మున్సిపల్ పరిధిలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి గట్టేపల్లి రోడ్డు వరకు నూతనంగా నిర్మాణం చేయనున్న డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం వద్ద సర్కిల్ ఏర్పాటు చేసేం దుకుగాను, ప్రభుత్వ జూనియర్ కళాశాల గదుల తోపాటు, ఐబి కాంప్లెక్స్ కు సంబంధించిన కొన్ని షెటర్లు, విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్న ప్రభుత్వ జూనియర్ ఉన్నత పాఠశాలను తొలగించి పున ర్నిర్మాణం క్షేత్రస్థాయిలో చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించడంతో గురువారం సంబం ధిత అధికారులతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, ఎంపీడీవో దివ్య దర్శనరావు, కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రత్నాకర్ రెడ్డి తదితరులు



ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించి, నూతనంగా నిర్మాణం అయ్యేంతవ రకు విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఉండేం దుకు జూనియర్ కళాశాలలో గదులను పరిశీలిం చారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తో పాటు వ్యాపార కాంప్లెక్సులు తొలగించేందుకు పరి శీలించి తగు చర్యలు తీసుకోనున్నారు. అలాగే ప్ర భుత్వ జూనియర్ కళాశాలలో శిథిలవస్థలో ఉన్న భవనాలను తొలగించేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీ సుకెళ్తామని వారు పేర్కొన్నారు.

## ఆర్టిఏ మెంబర్‌గా మంథని సురేష్ నియామకం



**మంథని జనవరి 9( నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ మంథని సురేష్ పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ మెంబర్ గా నియమితులైన సందర్భంగా ముత్తారం మండల నాయి బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మంథనిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా విద్యార్థి దశ నుండి మంత్రి శ్రీధర్ బాబు అనుచరుడిగా నాయి బ్రాహ్మణ కులవృత్తి చేసుకుంటూ రాజకీయాల్లో రాణిస్తున్న మంథని సురేష్ పనితనాన్ని గుర్తించి పెద్దపల్లి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యునిగా నియమించడం పట్ల ముత్తారం మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీమర్తి సంపత్, గౌరవ అధ్యక్షులు నాగవల్లి రాజయ్య,మౌనూరి రవి, కొలిపాక కుమార్,మందల ధర్మయ్య, మంథని లింగమూర్తి, మంథని సతీష్, నాగవెల్లి శివ శంకర్, శ్రీనివాస్, శ్రీమర్తి శ్రీనివాస్, మిడిదొడ్డి వెంకటేష్,వీరస్వామి, శ్రీనాథ్,ప్రవీణ్,హరి లు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుత్తే దారులు జాగ్రత్తలు తీసుకోవాలి





### ట్రాన్స్‌కో ఎస్ఈ శేషా రావు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 09(నినాదం న్యూస్) :** విద్యుత్ లైన్లో వేసేటప్పుడు గుత్తే దారులు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్కో ఎస్ఈ శేషా రావు అన్నారు. గురువారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయంలో ఆయన గుత్తేదారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తేదారులు తమ కింద పనిచేసే కూలీలకు ఇన్సూరెన్స్ చేయాలని అన్నారు. ఇటీవల జరుగుతున్న కొన్ని విద్యుత్ ప్రమాదాలను ఆయన గుత్తేదారులకు వివరించారు. విద్యుత్ సిబ్బందితో కలిసి మెలిసి పనిచేయాలని, ఎల్సీ తీసుకున్నప్పుడు ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా గుత్తేదారులు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. కౌటాల లో సబ్ ఇంజనీర్ లేకపోవడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని గుత్తేదారులు ఆయన దృష్టికి తెచ్చారు. సబ్ ఇంజనీర్ కోసం సీఎండీకి లెటర్ రాశామని ఎస్ ఈ తెలిపారు. మంచిర్యాల విద్యుత్ పరికరాల స్టోర్లో ఎదురవుతున్న పలు సమస్యలను గుత్తేదారులు ఎస్ఈ దృష్టికి తెచ్చారు. స్టోర్లో తూకం వేసిన విద్యుత్ తీగ పొడవులో సరిపోవడం లేదని తేడా వస్తుందని గుత్తేదారులు ఆయన దృష్టికి తెచ్చారు. మంచిర్యాల స్టోర్ నుంచి డిటిఆర్ తో పాటు లైనుకు సంబంధించిన మెటీరియల్ ఒకేసారి ఇవ్వాలని గుత్తేదారులు డిమాండ్ చేశారు. గుత్తేదారులు లేవనెత్తిన పలు సమస్యలను సిఎండి కి విన్నవించి న్యాయం చేస్తానని ఎస్ఈ తెలిపారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈలు వీరేశం, జీవరత్నం, ఏడీఈలు రాజేశ్వర్, శ్రీనివాస్, ఫిరోజ్ ఖాన్, డి. శ్రీనివాస్, జిల్లాలోని వివిధ ప్రాంతాల గుత్తేదారులు పాల్గొన్నారు.

## చూడకుండా వెళితే అది మీ తప్పే...

- ఇరుకు రోడ్డులో వాహనాల పార్కింగ్
- ప్రమాదాలు జరుగుతే గాని పార్కింగ్ మారదు



**పెద్దపల్లి రూరల్ జనవరి 09 నినాదం:** పట్టణంలోని ప్రగతి నగర్ లోని పాత ఇనుప సామాను దుకాణ యజమానికి చెందిన డీ.సీ.ఎం.వ్యాన్ తోపుడు బండ్లు నడి రోడ్డుపై పార్కింగ్ చేయడంతో ఇబ్బంది కరంగా మారింది.ట్రినిటీలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు ధర్మారం,చొప్పదండి, వెళ్ళు ఆర్టిసి బస్సులకు,ద్విచక్ర వాహనాలకు,భారీ వాహనాలకు ఇబ్బందికరంగా మారిందని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ప్రగతి నగర్ లోని సామాను దుకాణం ముందు ఏదైనా ప్రాణ నష్టం జరిగితే గాని నడిరోడ్డు పైన వాహనాలను నిలుపుదల చేయడు కావచ్చు అని పలువురు అనుకుంటున్నారు. పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు నిత్యం ప్రమాదాలను నివారించేందుకు, రాజీవ్ రహదారి వెంబడి పట్టణంలోని బస్టాండ్,అయ్యప్ప టెంపుల్,కమాన్ కూడలిలో డ్రంకన్ డ్రైవ్,త్రిబుల్ రైడ్,నో.పార్కింగ్ లాంటి తనిఖీలను నిర్వహించడంతో,ప్రగతి నగర్ లో ఉన్న ఇనుప సామాన్ దుకాణ యజమానికి చెందిన తోపుడు బండ్లు డీ.సీ.ఎం.లకు 24ఐ7 పార్కింగ్ చేయుటకు కలిసొచ్చింది.ట్రినిటీలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు ఇంటికి వెళ్ళు సమయంలో లేదా, పాఠశాలకు వచ్చే సమయంలో ప్రగతి నగర్ లో ట్రాఫిక్ అంతరాయం కలిగి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.నడి రోడ్డు మీద వాహనాలను పార్కింగ్ చేస్తు నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్న యజమానిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆరోపిస్తున్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




**పెద్దపల్లి రూరల్ జనవరి 09 నినాదం:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో గురువారం ప్రైమరీ విద్యార్థులు సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రజనీ దేవి దంపతులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, అంతరించిపోతున్న మన తెలుగు పండగలు,వాటికి సంబంధించిన సంప్రదాయాలు నేటి తరం పిల్లలకు కూడా తెలియపరచి మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.అలాగే మా పాఠశాలలో ప్రతీ పండగను నిర్వహిస్తూ,వాటి యొక్క విశిష్టతను,నిర్వహించుకునే విధానాన్ని విద్యార్థులకు వివరిస్తూ, వారిలో మన సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందిస్తామని తెలిపారు.విద్యార్థులచే ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించామని,భోగి పండగ, సంక్రాంతి,కనుమ పండగల గురించి చక్కగా వివరించి,అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు మరియు హరిదాసు,గోదాదేవి, గంగిరెద్దుల వేషధారణ అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన భోగి మంటల చుట్టూ విద్యార్థినీ విద్యార్థులు,ఉపాధ్యాయినీల బృందం పాటలకు అనుగుణంగా నృత్యం చేయడం అందరినీ ఆకర్షించింది. కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు పిల్లలలో కలిసి నృత్యం చేసి వారిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ రోడ్ సేఫ్టీ పై అవగాహన కలిగి ఉండాలి



**పెద్దపల్లి, జనవరి 09(నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని,విద్యార్థి దశ నుండి ట్రాపిక్ రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సూచించారు.పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై, ట్రాఫిక్ రూల్స్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా మైనర్స్ వాహనాలు నడపరాదని అది చట్టప్రకారం నేరమని సూచించారు. మీ తల్లితండ్రులు,మీ కుటుంబంలో,బంధువులు,పెద్దవారు వాహనాలు నడిపేటప్పుడు సీటుబెల్టు, హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అదేవిధంగా మద్యం తాగి,ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని వారికి అవగాహనా కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ జహీద్, కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధునిక సాగు పద్దతులతో మంచి ఉత్పత్తి



**పెద్దపల్లి, జనవరి 09 (నినాదం న్యూస్):** ఆధునిక సాగు పద్దతులతో మంచి ఉత్పత్తి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ %ఒ% సర్వీసెస్ ఆధ్వర్యంలో 4 డ్రోన్ వాహనాలనుప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడం ద్వారా రైతులకు మరింత లాభం చేకూరుతుందని,వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా నాట్లు వేయటం,పురుగుల మందు,గడ్డి మందు స్ప్రే చేయడం,ఎరువుల వినియోగం వంటి వాటికి డ్రోన్ సేవలను వినియోగించవచ్చని అన్నారు.ఈ సేవలు అవసరమైన రైతులు బంధంపల్లి లోని శ్రీ.విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ %ఒ% సర్వీసెస్ ను సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, విగ్నేశ్వర డ్రోన్ నిర్వాహకులు రమేష్, సంపత్, మహేందర్, అఖిల్,రాజు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే వ్యాగన్ నుండి బొగ్గు అపహరణ



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 09, నినాదం న్యూస్:** ఎల్కలపల్లి గేటు పోచమ్మ గుడి వద్ద ఉన్న రైల్వే ట్రాక్ పక్కన బొగ్గు లోడ్ అవుతుందని నమ్మదగిన సమాచారం మేరకు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, షిఫ్ట్ జమేదార్ సంపత్ విజయ్ కుమార్, ఎంటిఎఫ్ గార్డ్స్ వాయిలాల రమేష్, రత్నం దేవదాసు మరియు ఇంటిలిజెన్స్ గార్డు నీలం రవి అక్కడికి వెళ్ళి బొగ్గుతో ఉన్న 0658 నెంబర్ గల ట్రాక్టర్ ను పట్టుకోవడం జరిగింది. సెక్యూరిటి అధికారులను చూసి ట్రాక్టర్ ను వదిలేసి డ్రైవరు మరియు గుర్తు తెలియని వ్యక్తులు పారి పోయారు.బొగ్గు లోడ్ తో ఉన్న ట్రాక్టరును తీసుకువచ్చి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఆదేశాల మేరకు ఆర్జీ టు జిఎం ఆఫీస్ లో పెట్టించడం జరిగింది. రికవరీ చేసిన బొగ్గును వేమెంటు చేయగా 6 టన్నులుగా ఉంది. దీని విలువ సుమారు 18 వేల రూపాయలు గా ఉం

## టాస్క్ ద్వారా వివిధ కోర్సుల శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

### -ఈ నెల 20 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

**పెద్దపల్లి,జనవరి09(నినాదం న్యూస్):** జనవరి 10 నుంచి టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని, విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ప్రారంభించిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు.ఈ శిక్షణా తరగతులలో ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు నిషినార్థులైన బోధకులచే తరగతులను నిర్వహించడం జరుగుతుందని,అంతే కాకుండా టాస్క్ కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకున్న బహుళజాతి సంస్థలలో ఉద్యోగ అవకాశాలను కూడా ఇప్పించడం కోసం జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఔత్సాహికులైన నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని, ఆసక్తి కల విద్యార్థులందరూ టాస్క్ కేంద్రానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని,జనవరి 10 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయని, అదేవిధంగా తరగతులు జనవరి 20 నుంచి ప్రారంభమవుతాయని,ఇతర వివరములకు పెద్దపల్లి ఎం.పీ.డీ.వో. ఆఫీస్ ఆవరణలో గల టాస్క్ ఆఫీసులో సంప్రదించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పొలాలకు దారి లేకుండా సింగరేణి సంస్థ ఫెన్సింగ్

### -ఆర్డీవోకు వినతి



**మంథని జనవరి 9 (నినాదం న్యూస్):** రైతుల పొలాలకు దారి లేకుండా సింగరేణి సంస్థ ఫెన్సింగ్ వేస్తుందని ప్రజా సంఘాల నాయకులు గురువారం మంథని ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథనిమండలంలోని బిట్టుపల్లి శివారులో 372సర్వే నంబర్ లోని దాదాపు 250 ఎకరాలు 47 సర్వే నంబర్ లోని 30 ఎకరాల ప్రభుత్వ భూమిని సింగరేణి సంస్థ తీసుకొని రచ్చపల్లి, అడ్యాల, సిద్దపల్లి, అక్కేపల్లి,గ్రామాలు సింగరేణిలో భూ నిర్వాసితుల కింద బిట్టుపల్లి శివారులోని భూములను కొనుగోలు చేసి గ్రామాలకు ఇండ్ల ఫ్లాట్లు ఇవ్వగా మిగతా ఖాళీ స్థలంలో సింగరేణి సంస్థ చెట్లను నాటి బార్డర్ వేసి సిమెంటు పోల్లతో పెన్సింగ్ వేస్తున్నారు. క్రింది పొలాలకు వెళ్లడానికి దారి లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సింగరేణి అధికారులను అడగగా మేము కొనుగోలు చేసిన భూముల్లో చుట్టూ ఫెన్సింగ్ వేసుకుంటున్నామని మీ భూముల దారితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్తున్నారని రైతులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి సంస్థకు రైతుల భూముల ఇచ్చి రైతులకు దారి లేదు అనడం విడ్డూరమని సింగరేణి సంస్థ ఆలోచించి రైతులకు దారి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూసాయ కార్మిక శాఖ జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, రైతులు ముత్తినేని పోచయ్య, మాధవరావు సతీష్, పసునూటి కనుకయ్య, రాయినేని శివరాంజన్,ఆకుల శ్రీకాంత్, పాల్గొన్నారు.

## పొలాలకు దారి లేకుండా సింగరేణి సంస్థ ఫెన్సింగ్...

**మంథని జనవరి 9 (నినాదం న్యూస్):** రైతుల పొలాలకు దారి లేకుండా సింగరేణి సంస్థ ఫెన్సింగ్ వేస్తుందని ప్రజా సంఘాల నాయకులు గురువారం మంథని ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథనిమండలంలోని బిట్టుపల్లి శివారులో 372సర్వే నంబర్ లోని దాదాపు 250 ఎకరాలు 47 సర్వే నంబర్ లోని 30 ఎకరాల ప్రభుత్వ భూమిని సింగరేణి సంస్థ తీసుకొని రచ్చపల్లి, అడ్యాల, సిద్దపల్లి, అక్కేపల్లి,గ్రామాలు సింగరేణిలో భూ నిర్వాసితుల కింద బిట్టుపల్లి శివారులోని భూములను కొనుగోలు చేసి గ్రామాలకు ఇండ్ల ఫ్లాట్లు ఇవ్వగా మిగతా ఖాళీ స్థలంలో సింగరేణి సంస్థ చెట్లను నాటి బార్డర్ వేసి సిమెంటు పోల్లతో పెన్సింగ్ వేస్తున్నారు. క్రింది పొలాలకు వెళ్లడానికి దారి లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సింగరేణి అధికారులను అడగగా మేము కొనుగోలు చేసిన భూముల్లో చుట్టూ ఫెన్సింగ్ వేసుకుంటున్నామని మీ భూముల దారితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్తున్నారని రైతులు ఆవేదం చెందారు.

## బోట్ షికారిని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మణుగూరు జనవరి 9( నినాదం న్యూస్) :** మణుగూరు సబ్ డివిజన్ పరిధి అశ్వాపురం మండలంలో గొందిగూడెం గ్రామపంచాయతీ లో ఉన్న తుమ్మలచెరువులో బోర్డ్ షికారిని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లో పర్యాటక ప్రాంతాలుగా పేరు ఉన్న తుమ్మలచెరువు లో మొట్టమొదటిసారిగా బోట్స్ షికార్ని ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గం లో పర్యాటక ప్రాంతాలుగా ఉన్న మణుగూరు మండలంలో రాయిగూడెం ప్రాంతం గోదావరి నదిపై పర్యాట ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే సాంబయ్య గూడెం గ్రామపంచాయతీ పరిధిలో పేరంటాల చెరువు మణుగూరు మండలంలో రేగులగండి చెరువు పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని నివేదికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దీనిలో భాగంగానే తుమ్మలచెరువు లో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో బోర్డ్ షికారును ప్రారంభించడం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. సెలవులు రోజుల్లో ఉద్యోగస్తులు ప్రజలు తుమ్మలచెరువు ప్రాంతంలో పర్యాటక ప్రాంతంగా వినియోగించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారులు రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్యశ్యామలం

- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- సత్తుపల్లి, వైరాకు గోదావరి జలాలు
- రైతు అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు
- ప్రతి పంటకు భీమా పథకం అమలు





**సత్తుపల్లి , జనవరి 9 (నినాదం న్యూస్)** గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయబోతున్నామని, ఆ దిశగా సీతారామ ఎత్తిపోతల పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నాబార్డు నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ భవనం, గోదానును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లాడ మండలంతో తనకు చాలా రోజులుగా అనుబంధం ఉందని తెలిపారు. రైతు ప్రాధాన్యతగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సాగర్ పై లిఫ్టు పెట్టి చివరి భూముల వరకు సాగునీరు తీసుకుని వచ్చామని, చెక్ డ్యాం లు నిర్మించామని, తన చిరకాల కోరిక అయిన గోదావరి జలాలు కూడా రైతుల పొలాలకు త్వరలో రాబోతున్నాయని మంత్రి తెలిపారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు రావాలని తాను ఆకాంక్షించానని, కృష్ణా జలాలు రాని పరిస్థితుల్లో కూడా గోదావరి నీటితో ఖమ్మం జిల్లాలో సాగునీరు అందాలని, ఈ ప్రాంతం పచ్చగా ఉండాలని ఆలోచించి ఎత్తిపోతల ద్వారా ఖమ్మం జిల్లాకు గోదావరిని తీసుకు వస్తున్నామని, ఇటీవలే పెండింగ్ పనులు పూర్తి చేస్తానని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల పరిధిలో సాగునీటికి సంపూర్ణ భరోసా అందించేలా సీతారామ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని అన్నారు. రాబోయే సంవత్సరానికి సత్తుపల్లి, వైరా నియోజక వర్గాలకు గోదావరి జలాలు చేరుతాయని మంత్రి తెలిపారు. రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతో 12 వేల రైతు భరోసా నిధులు రైతు ఖాతాలలో జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని, రాబోయే రోజులలో మంచి పంటలు పండి రాష్ట్ర ఆదాయం పెరిగితే రైతులకు ఇచ్చిన మాటను నిలుపుకుంటామని అన్నారు. వివిధ కారణాలతో రైతు మరణిస్తే ఆ కుటుంబానికి వారం రోజులలో 5 లక్షలు చేరే విధంగా రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. రాబోయే ఖరీఫ్ పంట నుంచి ప్రతి పంటకు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు వరి పంట మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్, జాజి, వక్క వంటి పంటలు సాగు చేయాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అవసరమైన మౌళిక వసతులు, గోదాం, పనిముట్లు, తదితరఅందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే పరమావధిగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ పని చేస్తున్నదని, 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులకు త్వరలో వస్తాయని, వరి పంటకు మద్దతు ధరతో పాటు, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ రైతులకు అందడం పట్ల చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లి పరిధిలో యాతాలకుంట వద్ద టన్నెల్ నిర్మాణం ఆగిపోయిందని, ఈ ప్రాజెక్టుపై మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పున ప్రారంభించారని అన్నారు. వైరా నియోజకవర్గానికి ప్రత్యామ్నాయ కాలువ నిర్మించారని తెలిపారు. మలేషియా నుంచి పామాయిల్ సాగు ఆధునిక పద్ధతులను పరిశీలించి ఇక్కడ మన రైతులచే అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.సి.బి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డీ.సీ.ఎం.ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, డి.సి.సి.బి సి.ఇ.ఓ వెంకట ఆదిత్య, పి.ఏ.సీ.ఎస్ గంగదేవిపాడు చైర్మన్ తూము వీరభద్రరావు, డైరెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీలో చిన్నారులకు అన్నప్రాసన



**నూతనకల్ జనవరి 9నినాదం న్యూస్):** మండల పరిధిలోని టీక్యా తండా అంగన్ వాడీ సెంటర్లో గురువారం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మ మాట్లాడుతూ మొదట ఆరు నెలల పాటు తల్లిపాల ప్రాముఖ్యత బిడ్డకు ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహార అవసరం పై తల్లులు గర్భిణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బుజ్జి, నాగమ్మ ఆయా లక్ష్మి, భారతి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే 'నినాదం'

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్






**గోదావరిఖని జనవరి 9(నినాదం):** నినాదం దినపత్రిక ప్రజాసమస్యల పరిష్కారమే ఏకైన నినాదంగా పనిచేస్తోందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. గురువారం తన క్యాంపుకార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో రూపొందించిన నినాదం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన తన సతీమణి మణాలి ఠాకూర్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పత్రికనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. అనేక ప్రజాసమస్యల పరిష్కారానికి నినాదం సరైన వేదికవుతోంద`న్నారు. ప్రారంభించిన అనతికాలంలోనే ఎలాంటి కన్ఫ్యూషన్ లేని వార్తలు లభించే పత్రికగా నిలిచిందని కొనియాడారు.పత్రికలు ప్రభుత్వం, ప్రజలకు వారధిలా ఉండాలనేదానికి నినాదం పత్రికే చక్కటి నిదర్శణమన్నారు.పత్రిక యాజమాన్యానికి, సిబ్బంధికి,విలేకరులకు రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గోదావరిఖని ఆర్సీ ఇంచార్జి పూసాల రవికుమార్, కాంగ్రెస్ నేతలు పెండ్యాల మహేష్, వివిధ పత్రికల విలేకరులు కందినాగరాజు, భిక్షపతి తదితరులు ఉన్నారు.

## టిపియుఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**చింతపల్లి, జనవరి 9 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు గురువారం క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ మండల అధ్యక్షుడు సొనగంటి వేణుగోపాల్ ,ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్ కుమార్, లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం,హక్కుల సాధన కోసం తమ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి నేలంటి వెంకటేశ్వర్లు, దేవరకొండ డివిజన్ నాయకులు లెండాలే వినోద్, మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సెట్‌లో బాలకృష్ణను హత్తుకొని ఏడ్చిన చిన్నారి



నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌతేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. కాగా ఈ సినిమా చివరి రోజు షూటింగ్‌లో భావోద్వేగపూరిత సన్నివేశం చోటుచేసుకుంది. డాకు మహారాజ్‌లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన వేద అగర్వాల్ తన నానాజీ (బాలకృష్ణ)కు వీడ్కోలు పలికే సమయం రావడంతో ఎమోషనల్ అయింది. కన్నీళ్లు పెట్టుకుంటున్న వేదను దగ్గరకు తీసుకొని ఓదార్చాడు బాలకృష్ణ. సెట్స్‌లో నటీనటుల మధ్య ఎలాంటి అనుబంధం ఉంటుందో కండ్లకు కట్టినట్టు చూపించే ఈ సీన్‌ను చూసి అక్కడున్నవాళ్లంతా భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

సినిమా నినాదం

## పెద్ద తప్పు అదే..

### కంగనా రనౌత్



బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ' . 1975–77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సి న ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో కంగనా రనౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రం విషయంలో తాను కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయకుండా ఉండాల్సిందని.. అది తాను చేసిన పెద్ద తప్పు అని వ్యాఖ్యానిం చారు. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించడం, సినిమా విడుదల ఆలస్యం కావడం వల్ల తాను చాలా బాధపడ్డట్లు తెలిపింది. డైరెక్ట్‌గా ఓటీటీలోకి వెళ్లుంటే మంచి డీల్ దొరికేదని అభిప్రాయపడ్డారు. అప్పుడు సెన్సార్ బాధలు కూడా ఉండేవి కావన్నారు. అంతేకాకుండా ఈ చిత్రానికి దర్శకత్వం వహించాలనుకోవ డం తాను చేసిన మొదటితప్పుగా కంగన చెప్పుకొచ్చారు. గతంలో ఇందిరా గాంధీపై 'కిస్సా కుర్సీ కా' మూవీ వచ్చిందని కంగన తెలిపారు. ఆ చిత్రాన్ని ఎవరూ చూడలేదని.. అందుకు కారణం రిలీజ్ కాకుండానే ఆ చిత్రాన్ని బ్యాన్ చేశారన్నారు. ఆ చిత్రానికి సంబంధించిన ఫైల్స్ కూడా దగ్ధం చేసినట్లు చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇందిరా గాంధీపై ఏ ఒక్కరూ సినిమా తీసే ధైర్యం చేయలేదన్నారు. ఇప్పుడు ఈ సినిమా చూశాకా నేటి తరం వారికి ఇందిరా గాంధీ మూడుసార్లు ప్రధాని ఎలా అయ్యారో తెలుస్తుందని చెప్పుకొచ్చారు.




## బీటౌన్ హీరో శ్రీలీల డేటింగ్!

### ఫొటోలు వైరల్



శ్రీలీల ఈ పేరు తెలియని వారు ఉండరు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్ని నెలల క్రితం వరకు వరుస ఫ్లాప్స్ చూసి.. ఇక శ్రీలీల పని అయిపోయింది అనుకున్నారు అంతా. కానీ, ఇటీవలే రిలీజైన 'పుష్ప 2'లో ఆమె చేసిన 'కిస్సిక్' సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా విపరీతమైన క్రేజ్‌ని సొంతం చేసుకుంది. ఈ సాంగ్ తర్వాత ఆమెను అంతా శ్రీలీలకు బదులు 'కిస్సిక్ లీల' అని పిలుస్తున్నారు. ఇదిలా ఉంటే.. శ్రీలీలకు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం నెట్టింట షేక్ చేసేస్తోంది. ఆమె ఓ బాలీవుడ్ హీరోతో డేటింగ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది శ్రీలీల తాజాగా ముంబైలో దర్శనమిచ్చింది. అక్కడ ఓ రెస్టారెంట్‌లో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్‌తో కలిసి కనిపించింది. వీరిద్దరూ రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మీడియాకి ఫోజులు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు వీరిద్దరూ కలుసుకోవడంపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వీరు ఇప్పుడు ఎందుకు కలుసుకున్నారు..? ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారా..? అంటూ చర్చించుకుం టున్నారు. అయితే, మూవీ విషయమై ఆమె ముంబైకి వెళ్లినట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నారు. అక్కడ అనుకోకుండా ఇబ్రహీంని కలుసుకుందని చెబుతున్నారు. అంతకు మించి వారిద్దరి మధ్యా ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని అంటున్నారు. అదే సమయంలో ఇబ్రహీం ఖాన్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇబ్రహీం సినిమాలో శ్రీలీలను నటిగా ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ గురించి చర్చల్లో భాగంగానే ఇద్దరూ కలిసినట్లు టాక్ వినిపిస్తోంది. మరోవైపు శ్రీలీల ప్రస్తుతం నితిన్‌తో కలిసి రాబిన్ హుడ్, పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. వీటితోపాటు RT75 ప్రాజెక్ట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## మోహన్‌బాబుకు సుప్రీంలో ఊరట



జర్నలిస్ట్‌పై దాడి కేసులో ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు మోహన్ బాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసిన కోర్టు.. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.కావాలని దాడి చేయలేదని కోర్టుకు తెలియజేశారు. మోహన్ బాబు నష్టపరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారని కోర్టుకు నివేదించారు.

## సోషల్ మీడియాలో వేధింపులు

### పోలీసులను ఆశ్రయించిన మరో నటి



సోషల్ మీడియా ద్వారా వేధింపులు పెరిగిపోతున్నాయి. సామాన్యులతోపాటు పలువురు సెలబ్రిటీలు కూడా లైంగిక వేధింపులకు గురవుతున్నారు. మొన్నటికి మొన్న మలయాళీ బ్యూటీ హనీరోజ్.. సోషల్ మీడియా ద్వారా తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారంటూ పోలీసు లకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో నటికి కూడా అదే పరిస్థితి ఎదురైంది. కథానాయిక నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొంది. ఈ విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియా ద్వారా తనను ఇబ్బందికి గురిచేస్తూ, వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాదు తనను చంపేస్తానంటూ బెదిరింపు కామెంట్స్ పెడుతున్నట్లు తెలిపింది. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరింది. నటి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, నిధి అగర్వాల్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పాన్ ఇండియా చిత్రాల్లో మెరిసేందుకు సిద్ధమైంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో 'హరిహర వీరమల్లు', పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'రాజా సాబ్'లో నటిస్తోంది. ఈ రెండు పాన్ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. ఇక ఈ రెండు చిత్రాలతోపాటు తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తోంది ఈ ఇస్మార్ట్ భామ.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741